

www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 12-11-2022 సంపుటి : 04 సంచిక : 73 పేజీలు : 4 వెల : రూ 3-00

## సౌత్ లో ప్రారంభమైన వందే భారత్ ట్రైన్



బెంగళూరు, నవంబర్ 11, దక్షిణ భారతదేశానికి తొలి వందే భారత్ రైలు అందుబాటులోకి వచ్చింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మైసూర్-చెన్నై రూట్‌లో ఐదో వందే భారత్ రైలును జెండా ఊపి ప్రారంభించారు. కర్నాటక పర్యటనలో ఉన్న నరేంద్ర మోదీ కేఎస్‌ఆర్ బెంగళూరు రైల్వే స్టేషన్‌లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలను ప్రారంభించారు. మైసూరు-చెన్నై మధ్య నడిచే వందే భారత్ రైలు దక్షిణ భారతదేశంలోనే మొదటిది. ఇది దేశంలో ఐదవ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు, దక్షిణ భారతదేశంలో మొదటిది. దీనితో పాటు భారత్ గౌరవ్ కాశీ దర్శన్ రైలును కూడా ప్రధాని మోదీ జెండా ఊపి ప్రారంభించారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను భారతీయ రైల్వే ప్రతిష్టాత్మకంగా నడుపుతున్న సంగతి తెలిసిందే. విధానసౌధ కాంప్లెక్స్‌లోని సాధుకవి కనక్ దాస్, మహర్షి వాల్మీకి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ప్రధాని మోదీ తన దక్షిణాది రాష్ట్రాల పర్యటనను ప్రారంభించారు. దీని తరువాత, ప్రధాని మోదీ క్రాంతివీర్ సంగోలి రాయన్న (కెఎస్‌ఆర్) రైల్వే స్టేషన్‌కు వెళ్లి మైసూర్-చెన్నై వందే భారత్ రైలును జెండా ఊపి ప్రారంభించారు.ప్రధాని మోదీ ఉదయం బెంగళూరులోని హెచ్‌ఏఎల్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోట్, ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై, పలువురు మంత్రివర్గ సభ్యులు, కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర శాఖ అధ్యక్షుడు నళిన్ కుమార్ కటీల్, బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు బి. ఎు. యడ్యూరప్ప, పార్టీ ఎమ్మెల్యేలు, అధికారులు ఆయనకు స్వాగతం పలికారు.చెన్నై-మైసూర్ మార్గంలో వందే భారత్ రైలు బుధవారం మినహా ప్రతి రోజు నడుస్తుంది. ఈ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో మొత్తం 16 కోచ్‌లో ఉంటాయి. అందులో 14 చైర్ కార్స్, 2 ఎగ్జిక్యూటీవ్ చైర్ కార్స్ ఉంటాయి. ఏసీ చైర్ కార్‌లో చెన్నై నుంచి మైసూరుకు రూ.1200, ఎగ్జిక్యూటీవ్ చైర్ కార్‌కు రూ.2295 ఛార్జీ చెల్లించాలి. మైసూర్ నుంచి చెన్నైకి ఏసీ చైర్ కార్‌లో రూ.1365, ఎగ్జిక్యూటీవ్ చైర్ కార్ ప్రయాణానికి రూ.2485 ఛార్జీ చెల్లించాలి.ఆ తర్వాత బెంగళూరులోని దాదాపు రూ.5 వేల కోట్లతో నిర్మించిన కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్-2ను ప్రధాని మోదీ ప్రారంభించారు. దీని ప్రారంభోత్సవంతో విమానాశ్రయంలో ప్రయాణీకుల సామర్థ్యం ఏటా ఐదు-ఆరు కోట్లకు పెరుగుతుందని అంచనా. ప్రస్తుతం ఇది ఏటా 2.5 కోట్లు.ఇక్కడి నుంచి సమీపంలోని వేదిక వద్దకు చేరుకుని 108 అడుగుల ఎత్తైన నాడప్రభు కెంపేగౌడ కాంస్య విగ్రహాన్ని మోదీ ఆవిష్కరించారు. విగ్రహాన్ని ఆవిష్కరించిన తర్వాత, భారీ బహిరంగ సభకు ప్రధాని హాజరయ్యారు. అనంతరం తమిళనాడులోని దిండిగల్‌కు వెళ్లి. తమిళనాడులోని దిండిగల్‌లోని గాంధీగ్రామ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్ 36వ స్నాతకోత్సవానికి ప్రధాని హాజరయ్యారు.

# ప్రతీ ముస్లిం ప్రపంచంతో పోటీ పడాలి: సీఎం వైఎస్ జగన్



గుంటూరు: మైనార్టీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా గుంటూరులో? జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. 'నేడు జాతీయ విద్యా దినోత్సవం, అలాగే మైనార్టీ సంక్షేమ దినోత్సం కూడా ఈరోజు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి 135వ జయంతి. ఆజాద్ గురించి తెలియని వ్యక్తి ఎవరూ ఉండరు.ఆజాద్ సేవలు మరువలేనివి. ముస్లింలో పేదలందరికీ తొలిసారిగా రిజర్వేషన్లు కల్పించింది వైఎస్సార్. మైనార్టీల సంక్షేమానికి దివంగత నేత ఒకడుగు ముందుకేస్తే.. ఆయన తనయుడిగా నేను రెండడుగులు ముందుకేస్తాను. మహానేత తనయుడిగా గర్వపడుతున్నాను. పదవుల నుంచి సంక్షేమ పథకాల వరకు అన్ని విధాలా మైనార్టీలకు న్యాయం చేస్తున్నాము. ఒక మైనార్టీకి ఉప ముఖ్యమంత్రి పదవిని ఇచ్చాము. నలుగురికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చాము. శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ పదవిని మైనార్టీకి కేటాయించాము.మూడేళ్లలో మైనార్టీలకు డీబీటీ ద్వారా రూ.10,309 కోట్లు అందించాము. నాన్ డీబీటీ ద్వారా మరో రూ. 10వేల కోట్లు అందించాము. చంద్రబాబు ప్రభుత్వం ఐదేళ్లలో మైనార్టీలకు రూ.2,665 కోట్లు ఇస్తే.. మూడేళ్లలోనే మేము రూ.20 వేల కోట్లుకు పైగా ఇచ్చాము. ప్రతీ ముస్లిం విద్యావంతుడు కావాలి. ప్రతీ ముస్లిం ప్రపంచంతో పోటీ పడాలి. విద్యావ్యవస్థలో మార్పులు చేస్తున్నాము. వక్ఫ్ ఆస్తులు కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నాము. ఇప్పటికే అన్యాక్రంతమైన 580 ఎకరాలను స్వాధీనం చేసుకున్నాము. ఈ ప్రభుత్వం మీది అని మర్చిపోవద్దు' అని స్పష్టం చేశారు.

## త్వరలో ఏపీ వ్యాప్తంగా నారా లోకేశ్ పాదయాత్ర

అమరావతి: తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ త్వరలో పాదయాత్ర చేపట్టనున్నారు. 2023 జనవరి 27 నుంచి ఆయన పాదయాత్ర ప్రారంభం కానుందిచిత్తూరు జిల్లా కుప్పం నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు లోకేశ్



నడవనున్నారు. ఈ మేరకు పాదయాత్రపై నేతలకు ఆయన స్పష్టత ఇచ్చారు.ఏడాదిపాటు ప్రజల్లోనే ఉండేలా లోకేశ్ ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన రూట్ మ్యాప్ సిద్ధమవుతున్నట్లు సమాచారం. మార్గంమధ్యలో అన్ని వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకోవడంతో పాటు పలు సభల్లోనూ ఆయన ప్రసంగించే అవకాశముంది. లోకేశ్ పాదయాత్ర చేపడతారని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతున్నప్పటికీ ఇన్నాళ్లూ క్లారిటీ రాలేదు. తాజాగా ఆయనే ప్రకటించడంతో తెదేపా శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.

## సీఎం జగన్‌ను అడిగిన 6 రోజుల్లోనే వైద్యానికి రూ.12లక్షలు

అమలాపురం టౌన్: పట్టణంలోని నారాయణపేటకు చెందిన 9 ఏళ్ల దంగేటి జశ్వంత్ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పరిస్థితిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తక్షణమే స్పందించి తొలి విడతగా రూ.12 లక్షలను గురువారం మంజూరు చేశారు.జశ్వంత్ శస్త్ర చికిత్సకు రూ.21 లక్షలు ఖర్చువుతుందని, అంత ఖర్చు భరించే



స్తోమత ఆ కుటుంబానికి లేదని, మీరే ఆదుకోవాలని ఈ నెల 4న తూర్పుగోదావరి జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి సెంట్రల్ డెల్టా బోర్డు చైర్మన్ కుడుపూడి బాబు తీసుకుని వెళ్లిన సంగతి తెలిసిందే.చలించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తక్షణమే సంబంధిత అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కుడుపూడి బాబు సీఎం దృష్టికి ఈ విషయాన్ని తీసుకుని వెళ్లిన మర్నాడే తాడేపల్లి సీఎం కార్యాలయం నుంచి ఒక ప్రతినిధి అమలాపురంలోని రోగి జశ్వంత్ ఇంటికి వెళ్లి అతని వైద్య రికార్డులను పరిశీలించి వెళ్లారు. జశ్వంత్ తండ్రి కనకరాజును తాడేపల్లికి గురువారం వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరు చేసిన రూ.12 లక్షల చెక్‌ను తీసుకుని వెళ్లాలని వర్తమానం వచ్చింది.కనకరాజు గురువారం తాడేపల్లి వెళ్లి ఆ చెక్‌ను తీసుకున్నారు. హైదరాబాద్‌లోని అమెరికన్ అంకాలజీ ఇనిస్టిట్యూట్ కేన్సర్ సెంటరు పేర చెక్ ఇచ్చారు. మిగిలిన రూ.9 లక్షలను జశ్వంత్‌కు శస్త్ర చికిత్స అయిన తర్వాత ఆ ఆస్పత్రి ఇచ్చిన పత్రాలకు అనుగుణంగా మంజూరు చేస్తామని అక్కడి అధికారులు తెలిపారు. సీఎంకు జశ్వంత్ కుటుంబీకులు, కుడుపూడి బాబు కృతజ్ఞతలు తెలిపారు.

## గుజరాత్ సబర్మతి ఆశ్రమంలో చేనేతల మౌన దీక్ష



అహ్మదాబాద్ : చేనేత ఉత్పత్తులపై విధించిన జీఎస్టీని తొలగించాలంటూ అఖిల భారత పద్మశాలి సంఘం చేనేత విభాగం ఆధ్వర్యంలో గుజరాత్ అహ్మదాబాద్‌లోని సబర్మతి ఆశ్రమంలో మౌన దీక్ష చేపట్టారు. మౌన దీక్షలో అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, అఖిల భారత పద్మశాలి సంఘం చేనేత విభాగం అధ్యక్షుడు యర్రమాద వెంకన్న నేత, నటి, సామాజిక కార్యకర్త పూనమ్ కౌర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో చేనేత ముఖ్య భూమిక పోషించిందని, చేనేత కళను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. గాంధీ మార్గాన్ని అనుసరిస్తున్నామని చెప్పుకునే ప్రధాని నరేంద్ర మోదీకి గాంధీజీ సైద్ధాంతిక విధానాన్ని గుర్తు చేయడానికి తాము గుజరాత్ వచ్చామని తెలిపారు. గ్రామ స్వరాజ్యం, గ్రామీణ చేతి వృత్తులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చిన గాంధీజీ నివాసమైన సబర్మతి ఆశ్రమం నుంచి కేంద్ర ప్రభుత్వాన్ని చేనేతపై పన్ను తొలగించాలని కోరుతున్నామని తెలిపారు.చేనేతపై పన్నులు వేయమంటే అది గాంధీజీ సిద్ధాంతానికి విరుద్ధమని అన్నారు. చేనేత రంగాన్ని ప్రత్యేకంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. చేనేత రంగ బడ్జెట్ కేటాయింపులు తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ చేనేత విధానాన్ని ప్రకటించి, చేనేత రంగానికి అనేక పథకాలను, రాయితీలను ఇవ్వాలని కోరారు. చేనేతపై జీరో జీఎస్టీ, జాతీయ చేనేత విధానంపై అన్ని రాజకీయ పార్టీలు తమ విధానాన్ని ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

## దానిని మీరు ఆపకూడదు: హిమాచల్ వాసులకు మోదీ లేఖ

దిల్లీ: ప్రధాని నరేంద్రమోదీ హిమాచల్ ప్రదేశ్ ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన ఈ రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అభివృద్ధి పనులను వేగవంతం చేసిందన్నారు.'2014లో మేం అధికారంలోకి వచ్చిన సమయంలో హిమాచల్ ప్రదేశ్‌లో వేరే పార్టీ ప్రభుత్వం ఉంది. ఆ పార్టీ కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేయలేదు. అనంతరం ఇక్కడ భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులను మేం వేగవంతం చేశాం. వాటిని మీరు ఇప్పుడు ఆపకూడదు. ఉజ్వల్ పథకం, టాయిలెట్స్ నిర్మాణం, ప్రతి ఇంటికి పైపుల ద్వారా నీటి సరఫరా వంటి పథకాలు ఇప్పుడు ఫలితాలు చూపిస్తున్నాయి. అమ్మలు, సోదరీమణుల జీవితాలు బాగుపడ్డాయి. ఇప్పుడు ఈ రాష్ట్రం అభివృద్ధి చెంది పర్యాటక కేంద్రంగా మారింది. రేపు అందరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి' అని మోదీ ఆ లేఖలో కోరారు.హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిన్నటితో ముగిసింది. ఈ రాష్ట్రంలో భాజపా, కాంగ్రెస్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఆప్ కూడా విస్తృత ప్రచారం చేపట్టింది. డిసెంబర్ ఎనిమిదిన ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.



## పిటిషన్‌ను డిస్మిస్ చేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: రుషికొండ కేసులో ఎంపీ రఘురామ కృష్ణంరాజుకు ఎదురు దెబ్బ తగిలింది. రుషికొండ కేసులో దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది.ప్రతి ఇంచు జాగాకు సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే ఎలా అని ప్రశ్నించింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై తాము జోక్యం చేసుకోబోమని సుప్రీంకోర్టు తెలిపింది.ఈ మేరకు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చేవరకూ వేచి చూడాలని పిటిషనర్‌కు స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. రుషికొండలో రెండు కిలోమీటర్ల వరకు తవ్వకాలు



జరిపారని సుప్రీంకోర్టుకు రఘురామకృష్ణరాజు న్యాయవాది ఫోటోలు ఇవ్వగా, జోక్యం చేసుకునేందుకు అత్యున్నత న్యాయస్థానం ఆసక్తి చూపలేదు.అభివృద్ధి - పర్యావరణం మధ్య సమతుల్యత పాటిస్తూ ముందుకు వెళ్లాలని గతంలోనే సుప్రీంకోర్టు సూచించింది. అభివృద్ధి కూడా అవసరమేనని గతంలో సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

## మోదీ రాకను నిరసిస్తూ విశాఖ స్టీల్ పరిరక్షణ సమితి నిరసనలు



అమరావతి : ప్రధాని నరేంద్ర మోదీ రేపు, ఎల్లుండి తెలుగు రాష్ట్రాల్లో పర్యటిస్తున్న సందర్భంగా పలు ప్రజా, కార్మిక సంఘాలు నిరసనలకు పిలుపునిచ్చాయి. దీంట్లో భాగంగా రేపు ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కోసం ప్రధాని విశాఖకు రానున్నారు. ఈ సందర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ స్టీల్ పరిరక్షణ పోరాట సమితి నిరసనలకు పిలుపునిచ్చింది.విశాఖ స్టీల్ ప్రైవేటీకరణను నిలిపివేస్తూ తన పర్యటనలో మోదీ ప్రకటించాలని డిమాండ్ చేశాయి. శుక్రవారం విశాఖలోని కూర్మన్నపాలెం వద్ద కార్మిక, ఉద్యోగ సంఘాలు నిరసనను తెలిపాయి. సేవ్ వైజాగ్ స్టీల్.. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ నినాదాలు చేశారు.

# సంపాదకీయం

శనివారం 12-11-2022

## దక్షిణాది రాష్ట్రాలు...

### గవర్నర్లు వర్సెస్ సర్కార్

తెలంగాణ, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు... గవర్నర్ల మధ్య పచ్చగడ్డి వసే?త భగ్గుమంటోంది.వ్యవస్థల మధ్య, వ్యక్తుల మధ్య విభేదాలు ఉంటే ఉండవచ్చును. కానీ ఆ విబేధాలు ఘర్షణాత్మక స్థాయికి చేరుకోవడం మాత్రం ఎంతమాత్రం అభిలషణీయం కాదు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. మూడు దక్షిణాది రాష్ట్రాలలో ఇప్పుడు గవర్నర్, ఆ రాష్ట్రాల ప్రభుత్వాల మధ్య విభేదాలు ఘర్షణ స్థాయికి చేరుకున్నాయి. దీంతో ప్రభుత్వం, గవర్నర్ ల మధ్య విమర్శలు రాజకీయ ప్రత్యర్థుల మధ్య విమర్శల స్థాయికి దిగజారాయి. యూనివర్సిటీ నిబంధనలను ప్రభుత్వం మార్చింది. వర్సటీ చాన్సలర్ గా గవర్నర్ ను తొలగిస్తున్నట్లు గురువారం ప్రభుత్వ ప్రకటన వెలువడింది. చాలా కాలంగా గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, పినయర్ సర్కార్ మధ్య విభేదాలు ఉన్నాయి. ప్రభుత్వం, గవర్నర్ మధ్య పరస్పర విమర్శలు కొనసాగుతున్నాయి. గవర్నర్ వ్యవస్థను మోడీ సర్కార్ దుర్వినియోగం చేస్తున్నదన్న విమర్శలు రోజు రోజుకూ తీవ్రమౌతున్న సంగతి విదతమే మరీ ముఖ్యంగా దక్షాణాది రాష్ట్రాలు కేరళ, తమిళనాడు, తెలంగాణలలో గవర్నర్ల తీరు పట్ల ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నాయి. తెలంగాణలో అయితే గవర్నర్ తమిళిసై, ప్రభుత్వం మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొని ఉంది. గవర్నర్ తమిళి సై విలేకరుల సమావేశాలు నిర్వహించి మరీ ప్రభుత్వంపై విమర్శలు కురిపిస్తున్నారు.ఇక తమిళనాడులో స్టాలిన్ సర్కార్ అయితే ఆ రాష్ట్ర గవర్నర్ ను తొలగించాలని డిమాండ్ చేస్తోంది. కేరళ ప్రభుత్వం అయితే ఒక అడుగు ముందుకు వేసి ఏకంగా డీమ్డ్ వర్సిటీ చాన్సలర్ పదవి నుంచి గవర్నర్ ను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకోసం వర్సటీ నియమనిబంధనలను కూడా మార్చింది. కేరళ గవర్నర్ మహ్మద్ ఆరిఫ్ ఖాన్ కొద్ది రోజుల కిందట రాష్ట్రంలోని వైస్ చాన్సలర్ లందరూ రాజీనామా చేయాలంటూ వర్సిటీల చాన్సలర్ హోదాలో ఆదేశాలు జారీ చేశారు. అప్పటి నుంచి కేరళ ప్రభుత్వం రాష్ట్రంలోని వర్సిటీలపై గవర్నర్ పెత్తనం అవసరం లేదని చెబుతూ వస్తోంది. అలాగే తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించి గవర్నర్ కు పంపిన యూనివర్సిటీ రిక్రూట్‌మెంట్ బిల్లుపై సంతకం చేయకుండా తన వద్దే పెండింగ్ ఉంచుకుని ఈ బిల్లుపై క్లారిఫికేషన్ ఇవ్వాలనీ, రాజ్ భవన్ కు వచ్చి తనతో చర్చించాలని ఆ రాష్ట్ర గవర్నర్ తమిళసై ప్రభుత్వానికి హుకుం జారీ చేశారు. బీజేపీయేతర ప్రభుత్వాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల గవర్నర్ లు బీజేపీ ప్రతినిధులుగా పని చేస్తున్నారనీ, రాజ్ భవన్ లను కాషాయ కార్యాలయాలుగా మార్చేస్తున్నారనీ విమరలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే కేరళ సీఎం పినరయ్ విజయన్ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ ను డీమ్డ్ వర్సిటీ చాన్సలర్ పదవి నుంచి తొలగిస్తూ సంచలన నిర్ణయం . పశ్చిమబెంగాల్, ఢిల్లీ, కేరళ, తమిళనాడు, తెలంగాణ వంటి బీజేపీ యేతర ప్రభుత్వాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో గవర్నర్లు, ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల మధ్య విభేదాలు రోజురోజుకూ ముదురుతున్నాయి.యూనివర్సిటీ నిబంధనలను ప్రభుత్వం మార్చింది. వర్సటీ చాన్సలర్ గా గవర్నర్ ను తొలగిస్తున్నట్లు గురువారం ప్రభుత్వ ప్రకటన వెలువడింది. చాలా కాలంగా గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, పినయర్ సర్కార్ మధ్య విభేదాలు ఉన్నాయి. ప్రభుత్వం, గవర్నర్ మధ్య పరస్పర విమర్శలు కొనసాగుతున్నాయి. బుధవారం ఈ విమర్శలు ఒకింత తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. అంతే కేరళ సీఎం సంచలన నిర్ణయం తీసుకున్నారు. గవర్నర్ ను డీమ్డ్ వర్సిటీ పదవి నుంచి తొలగిస్తు గురువారం కేరళ సర్కార్ ప్రకటించింది. తాజాగా డీమ్డ్ వర్సిటీ చాన్సలర్ పదవి నుంచి గవర్నర్ ను తొలగిస్తూ కేరళ సీఎం పినరయ్ విజయన్ తీసుకున్న నిర్ణయం రాజకీయంగా సంచలనం సృష్టించింది. ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా ఇదే ఒరవడిని అనుసరించే అవకాశాలు ఉన్నాయని పరిశీలకులు అంటున్నారు.

## సంక్షేమ పథకాలు అక్కరకు వస్తాయా

విజయవాడ, నవంబర్11,2019 లో జరిగిన ఎన్నికలు వైసీపీ బుక్ లో ఒక చారిత్రాత్మక పేజీ. మూడు వేల కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేసిన జగన్ వల్లనే వైసీపీ అద్భుతమైన విజయం సాధించిందన్నది ఎంత వాస్తవమో... కార్యకర్తల శ్రమ కూడా అంతే నిజం. ఆ నిజాన్ని విస్మరించడానికి వీలులేదు. ఎందుకంటే శక్తికి మించి పనిచేసింది కార్యకర్తలే. జగన్ ను ముఖ్యమంత్రిగా చూడాలన్న ఏకైక లక్ష్యంతోనే ప్రతి నియోజకవర్గంలో కార్యకర్తలు పోరాడారు. ఒకరకంగా టీడీపీని ఓడించేందుకు వారు చిందించిన స్వేదం ఎవరూ మరవకూడదు. ఎమ్మెల్యేలు 151 మంది అసెంబ్లీలో ఉ న్నారంటే జగన్ ఫేస్ ఎంత ముఖ్యమో.. కార్యకర్తల బేస్ కూడా అంతే ముఖ్యం. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యేలు ముఖ్యమైన కార్యకర్తలను పక్కన పెట్టేశారు. ఇతరులకే వారు ప్రాధాన్యత ఇస్తున్నారు. కొందరు కార్యకర్తలు తమ శ్రమతో పాటు ఆస్తులను కూడా పోగొట్టుకున్నారు. వారి స్థాయిలో ఆ ఎన్నికల్లో ఖర్చు పెట్టారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఎప్పటి నుంచో వింటున్నాం. వైసీపీ సోషల్ మీడియాలోనే వాళ్లు బహిరంగంగా అసంతృప్తిని వెళ్లగక్కుతున్నారు. ఎమ్మెల్యేలను తమను పట్టించుకోకపోవడాన్ని ఎవరికి చెప్పుకోవాలో తెలియక సతమతమవుతున్నారు. అయితే ఇదే సమయంలో జగన్ నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే కుప్పం, రాజాం, టెక్కలి, అద్దంకి వంటి నియోజకవర్గాల ముఖ్య కార్యకర్తలతో జగన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాల్లో జగన్ చెప్పడమే తప్ప క్యాడర్ నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో పార్టీపై ప్రజలకున్న అభిప్రాయాన్ని తెలుసుకునే వీలున్నా జగన్ ఆ పనికి పూనుకోవడం లేదు. మరోసారి ఈయనను గెలిపించుకురండి తాను చూసుకుంటానని మాత్రమే భరోసా ఇస్తున్నారు. అయితే జగన్ సమీక్షకు హాజరైన కొందరు కార్యకర్తలతో మాట్లాడితే ఈ సమీక్షల వల్ల ఉపయోగం లేదని చెబుతున్నారు. తాము ఎమ్మెల్యేలు అనుసరిస్తున్న వైఖరి, వారిపట్ల ప్రజల్లో ఉన్న అసంతృప్తిని చెబుదామని పాయింట్లు రాసుకుని మరీ సమావేశాలకు వెళితే అక్కడ మాత్రం తమకు ఆ అవకాశం లేకుండా పోతుందని వాపోతున్నారు. ఎమ్మెల్యేలు తమకన్నా అవతలి పార్టీ కార్యకర్తలకే ప్రాధాన్యత ఇస్తున్నారని, వారికే లాభం చేకూరేలా వ్యవహరిస్తున్నారని వారు చెప్పుకుని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్యాడర్ లో ఇలాగే నిరుత్సాహం, నిరాశలు ఉంటే వచ్చే ఎన్నికల్లో నెగ్గుకు రావడం కష్టమేనని చెప్పక తప్పదు. సిట్టింగ్ ల వల్ల ఈసారి ముప్పే తప్ప ఏమాత్రం ప్రయోజనం లేదన్న కామెంట్స్ వినపడుతున్న నేపథ్యంలో జగన్ ఇప్పటికైనా జాగ్రత్త పడితే మంచిది. సంక్షేమ పథకాలనే నమ్ముకుంటే పొరుగు రాష్ట్రంలో జరిగిన మునుగోడు ఫలితాలు చూశారుగా... అక్కడా వెల్?ఫేర్ స్కీంలు పెద్దగా పనిచేయలేదు. ఇది గుర్తుంచుకుని సరైన ఫీడ్ బ్యాక్ క్యాడర్ నుంచి తీసుకుని జరుగుతున్న తప్పులు దిద్దుకునే ప్రయత్నం చేయగలిగితే జగన్ తో పాటు ఆయన పార్టీకి మంచిది. లేకుంటే.. ఒక్క ఛాన్స్ తోనే సరిపెట్టుకోవాల్సి ఉంటుంది.

## వర్శిటీల్లో పేర్ల రగడ

కడప, నవంబర్ 11,ఏపీలో విశ్వవిద్యాలయాల పేర్ల మార్పు వివాదాస్పదం అవుతోంది. ఇటీవల ఎన్టీఆర్ హెల్త్ వర్శిటీ పేరు మార్చి.. డా.వైఎస్ ఆర్ హెల్త్ వర్శిటీగా పేరు పెట్టిన సంగతి తెలిసిందే. తాజాగా సీఎం స్వంత జిల్లా వైఎస్ఆర్ కడప జిల్లాలో మరో వివాదం రచ్చరేపుతోంది.కడపలోని యోగి వేమన యూనివర్శిటీలో .. యోగి వేమన విగ్రహాన్ని తొలగించి వైఎస్ విగ్రహం పెట్టారని వస్తున్న విమర్శలపై ఏపీ ప్రభుత్వం ఫ్యాక్ట్ చెక్ విభాగా స్పందించింది. అవన్నీ తప్పుడు కథనాలని.. మిస్ లీడింగ్ చేసే విధంగా ఉన్నాయని స్పష్టం చేసింది. యోగి వేమన విగ్రహాన్ని ఎంతో గౌరవంగా తొలగించి.. అంత కంటే ఎక్కువ గౌరవంగా యూనివర్శిటీ గేటు వద్ద ప్రతిష్టించారని తెలిపింది. గతంలో యోగి వేమన విగ్రహం రోడ్డు మధ్యలో ఉండేదని.. ఇప్పుడు యూనివర్శిటీ గేటు మధ్యలో పెట్టారన్నారు. దీనికి సంబంధించిన ఫోటోలను కూడా ఏపీ ఫ్యాక్ట్ చెక్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. కడప యోగి వేమన యూనివర్శిటీలో ప్రజా కవి యోగి వేమనకు అవమానం జరిగిందని, నిర్లక్ష్యంగా గేటు పక్కన పెట్టారన్న ఆరోపణలను ఖండించారు యోగివేమన యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ మునగాల సూర్యకళావతి. వరల్డ్ క్లాస్ యూనివర్శిటీ స్థాయికి తీసుకుని వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో యూనివర్శిటీ ప్రాంగణంలో ఉన్న ప్రజా కవి యోగివేమన విగ్రహాన్ని ఎలివేషన్‌లో తరలించామన్నారు. అందులో భాగంగా ఆయనకు అగ్రతాంబూలం ఇస్తూ చేసిన మార్పులపై మొన్నటి న్యాక్ కమిటీ కూడా అభినందిస్తూ, ఈ మార్పులను స్వాగతించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు.యోగి వేమన పట్ల యూనివర్శిటీకి ఎంతో గౌరం ఉందని, ఆయన పట్ల చిన్న తప్పు కూడా చేయమని ఆమె అన్నారు. యోగివేమన తరువాత, ఈ యూనివర్శిటీ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని యూనివర్శిటీ క్యాంపస్‌లో ఒక చోటి నుంచి ప్రస్తుతం యోగివేయన విగ్రహం ఉన్న చోట ఏర్పాటు చేసి గౌరవించామే తప్ప ఇందులో ఎవరినీ తక్కువ చేయడం మరోటి కాదని విసి సూర్యకళావతి స్పష్టం చేశారు. చాలా యూనివర్శిటీల ఎలివేషన్‌లో ఆ యూనివర్శిటీ పేరు ప్రతిబింబించేలా ఆయా వ్యక్తులు, మహానుభావుల విగ్రహాలు పెట్టారని,అదే పద్ధతిని కొత్త ఎలివేషన్‌లో తామూ పాటించామని వీసీ వివరించారు.ప్రస్తుతం వేమన విగ్రహం తొలగించిన స్థలం వైఎస్ ఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌కు దగ్గర్లో ఉండటంలో సైన్స్ బ్లాక్ దగ్గర ఉన్న వైఎస్ విగ్రహాన్ని చోటు మార్చామన్నారు. అయితే విగ్రహం మార్పుపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్న రాయలసీమ విద్యార్థి సంఘం కార్యదర్శి మల్లెల జగదీష్, యూనివర్సిటీ బయట ఏర్పాటు చేసిన విగ్రహాన్ని కింద కాకుండా కాస్త ఎత్తులో ఏర్పాటు చేయాలని కోరారు. కిందకు పెట్టడం వల్ల యోగి వేమనను అవమానించినట్లు అవుతుందని చెప్పారన్నారు వీసీ కళావతి. యోగి వేమన విషయంలో వస్తున్న వార్తలపై ఆమె ఈ విధంగా స్పందించారు.

## పక్క చూపులు చూస్తున్న నేతలు

గుంటూరు, నవంబర్ 11, ఏపీ రాష్ట్రంలో అధికార పార్టీ గ్రాఫ్ రోజు రోజుకూ దిగజారిపోతోందనే అంచనాలు పెరిగిపోతున్నాయి.'ఒక్క ఛాన్స్ ఇవ్వండి' అని 2019 ఎన్నికల ముందు.. ఊరూరా తిరిగి అర్థించిన వైసీపీ అధినేత తీరా అధికార పీఠం ఎక్కిన తర్వాత చేస్తున్న పనులతో రాష్ట్ర ప్రజలు విసుగెత్తిపోతున్నారు. గత ఎన్నికల్లో వైసీపీకి, జగన్ కు పల్లెల్లో అధికశాతం జైకొట్టాయి. పట్టణ ప్రజల్లోనూ ఎక్కువ మంది ఆయనకే ఓటు వేశారు. యువకుడైన జగన్ ఏపీ అభివృద్ధికి, తమ బాగు కోసం ఏదో చేస్తారనే ఆశతో ఓట్లు వేసి భారీ విజయం కట్టబెట్టారు.నిజానికి పట్టణ ఓటర్ల మద్దతు ఎప్పుడూ చంద్రబాబుకే ఉండేది. చంద్రబాబు హయాంలో వచ్చిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీతో పట్టణ యువకుకు ఎక్కువ ఉపాధి అవకాశాలు వచ్చాయి. ఆర్థికంగా వారు ఎదగారు. బాబు చేసిన అభివృద్ధి ఫలాలు అందరికి పూర్తిగా అందాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజిత ఏపీగా మారిన తర్వాత తొలిసారి 2014లో వచ్చిన ఎన్నికల్లో చంద్రబాబు దార్శనికతను, కార్యదక్షతను గుర్తించి గెలిపించారు. హైదరాబాద్ కన్నా దీటైన రాజధానిని నిర్మిస్తారని భావించారు. చంద్రబాబు నేతృత్వంలో ఏపీలో అభివృద్ధి ఆకాశమే హద్దు అవుతుందని ఆశించారు. అయితే.. విభజన గాయాలు, ప్రత్యేక హోదాను చంద్రబాబు సాధించలేకపోయారనే బాధతో జగన్ కి ఒక్క ఛాన్స్ ఇచ్చారు.ఏపీలోని 25 పార్లమెంటరీ స్థానాల్లోనూ వైసీపీని గెలిపిస్తే.. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకొస్తానని ప్రగల్భాలు పలికిన జగన్ తీరా ఎన్నికలయ్యాక మాట మార్చడం జనానికి నచ్చలేదు. 22 ఎంపీ స్థానాల్లో వైసీపీని గెలిపించిన తర్వాత బీజేపీ సర్కార్ కు మన అవసరం లేదు. ప్రత్యేక హోదా సాధించడం కష్టం అని మడమ తిప్పేయడంతో జనంలో వ్యతిరేకత మొదలైందిపాలన ప్రారంభించిన తొలినాళ్లలో ప్రజా వేదికను కూలగొట్టడం ద్వారా విధ్వంస పాలనకు తెరలేపడం రాష్ట్ర జనానికి నచ్చలేదు. చంద్రబాబు హయాంలో పరుగులు పెట్టిన ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి 'రివర్స్ టెండరింగ్' నెపంతో నిలిపేయడాన్ని జనం జీర్ణించుకోలేకపోయారు. నవరత్నాలు పేరుతో సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామంటూ.. అభివృద్ధిని అస్సలు పట్టించుకోకపోవడంతో వైసీపీ సర్కార్ పై వ్యతిరేక భావనలు మరింత పెరిగాయి.పథకాల పేరు చెప్పి రాష్ట్ర ఖజానాలోని నిధుల్ని ఇష్టారీతిన ఖర్చుపెట్టేసి, చివరికి ఏపీకి, ఏపీ ప్రజల నెత్తిన మోయలేని అప్పుల భారం పెట్టిన జగన్ తీరుపై జనంలో ఆగ్రహం ఎక్కువైంది. ఉద్యోగులు, ఉ పాధ్యాయుల సమస్యల పరిష్కరించకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుంటే.. వారంతా రోడ్లపైకి వచ్చి పోరాటాలు, ఉద్యమాలు చేసే దాకా పరిస్థితి వెళ్లింది. మూడు రాజధానుల పేరుతో ఏపీకి రాజధానే లేకుండా చేసిన జగన్ ను, ఆయన పాలనను, వైసీపీ సర్కార్ ను జనం దుమ్మెత్తి పోస్తున్నారు. నిరు పేదలకు గత ప్రభుత్వాలు దశాబ్దాల క్రితమే ఇచ్చిన ఉ చిత ఇళ్లకు క్రమబద్ధీకరణ పేరుతో ఇప్పుడు డబ్బులు కట్టాలన్న వైసీపీ సర్కార్ పై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయిందిఇలాంటి ప్రజా వ్యతిరేక కార్యక్రమాలతో జనంలో వైసీపీకి బాగా గ్రాఫ్ తగ్గిపోయిందంటున్నారు. మరీ ముఖ్యంగా అక్షర జ్ఞానం ఉన్న పట్టణ ప్రజల్లో వైసీపీ సర్కార్ తప్పిదాలపై వ్యతిరేకత మరింత తీవ్రంగా ఉందంటున్నారు. అంతే కాదు.. జగనే స్వయంగా చేయించుకున్న సర్వేలు, ఎన్నికల వ్యూహాలు రచించే ఐప్యాక్ బృందం సర్వేల్లోనూ జనం నుంచి వ్యతిరేకతే స్పష్టమైందని తేలింది. ఈ క్రమంలోనే ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులపై జగన్ చీటికి మాటికి ఫైర్ అవుతున్నారనే వార్తలు బయటికి వస్తున్నాయి. ఒక పక్కన అభివృద్ధి లేదు.. పైగా తామేదో గొప్ప పనులు చేసినట్లు జనాన్ని ఊదరగొట్టాలంటూ గడప గడపకు మన ప్రభుత్వం పేరుతో తమను జగన్ పంపుతుంటే.. ఏం చేయాలో తెలియక ప్రజా ప్రతినిధులు కుమిలిపోతున్నారంటున్నారు. చేయని అభివృద్ధి గురించి ఏమి చెప్పాలి?.. సమస్యలపై స్థానికులు అడిగే ప్రశ్నలకు ఏం సమాధానం ఇవ్వాలో తెలియక నిలువునా వారు జావగారిపోతున్న ఘటనలు ఉ న్నాయి.ఇక.. వైసీపీలో కొత్త ముసలం పుట్టింది. పార్టీ జిల్లాల అధ్యక్ష పదవుల నుంచి సీనియర్లు ఒక్కొక్కరూ తప్పుకుంటున్నారు. ముందుగా తానేటి వనిత గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్ష పదవిని వదిలేశారు. తాజాగా కాపు రామచంద్రారెడ్డి అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకున్నారు. ఇదే బాటలో మరికొందరు నేతలు కూడా పయనించే అవకాశం ఉందని ఊహాగానాలు వస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో తమకు సీటు వచ్చే అవకాశం లేదకుంటున్న కొందరు ఇతర పార్టీల వైపు చూస్తున్నారని, ఆయా పార్టీల నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారనే వార్తలు వస్తున్నాయి. ఇంతకాలం జగన్ చెప్పిందే విన్న వారంతా తమ అధినేతపై అసంతృప్తి పెంచుకున్నారంటున్నారు. పార్టీ బాస్ ను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశమే రాజీనామాలు చేస్తున్న వారిలో కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## మరో 3 రోజులు వానలు..

తిరుపతి, నవంబర్ 11, (ఏపీని అల్పపీడనం భయపెడుతుంది. ప్రభావం కొద్ది జిల్లాలపై మాత్రమే ఉండనుందని వాతావరణ శాఖ క్లారిటీ ఇచ్చింది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన బలమైన అల్పపీడనం శ్రీలంక తీరానికి చేరువవుతున్నందున, నెల్లూరు తీరానికి సమీపంలో భారీ వర్షం కురిసే ఛాన్స్ ఉంది. తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. శుక్రవారం సాయంత్రం లేదా రాత్రికి చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో వర్షాలు కురుస్తాయి. శనివారం ఉదయం ఈ వర్షాలు సత్యసాయి జిల్లాలోకి ప్రవేశించనున్నాయి. అదే సమయంలో ఉరుములు, మెరుపులతో పాటు పిడుగులు కూడా పడే సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది.అల్పపీడనం మనకు చాలా దూరంలో ఉన్నందున విశాఖపట్నం, విజయవాడతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో చెదురుమదురు వర్షాలు మాత్రమే కురిసే అవకాశం ఉంది. అయితే తీరం వెంబడి గంటకు 40?45, గరిష్టంగా 55 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయి. అల్పపీడనం ఎఫెక్ట్ నవంబర్ 15 ఉండనుంది. అప్పటివరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో చెదురుమదురు జల్లులు పడనున్నాయి.భారీ వర్షాల నేపథ్యంలో.. శుక్ర, శనివారాల్లో దక్షిణ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు తీరం వెంబడి వేటకు వెళ్లవద్దని మత్స్యకారులకు విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. ఈ అల్పపీడనం ఎఫెక్ట్ తమిళనాడుపై అధికంగా ఉంది. ఇప్పటికే అక్కడ వర్షాలు దంచికొడుతున్నాయి. ఏపీలో పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 1 నుంచి 3 డిగ్రీలు ఎక్కువగా నమోదవుతున్నాయని పేర్కొంది. అల్పపీడన ప్రభావం రాష్ట్రంపై అంతగా ఉ ండదని తేల్చడంతో రైతులకు కొంత ఊరట లభించింది.

## టార్గెట్ 100

విజయవాడ, నవంబర్ 11, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఈసారి ఎలాగైనా అధికారంలోకి వచ్చేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఎప్పటికప్పుడు సర్వేలు చేయించుకుంటూ బలహీనంగా ఉన్న నియోజకవర్గాలపై ఫోకస్ పెడుతున్నారు. ఆ నియోజకవర్గం నేతలకు క్లాస్ పీకుతున్నారు. అభ్యర్థిని మార్చడం కంటే ఆ నియోజకవర్గాన్ని మిత్రపక్షాలకు ఇవ్వడం మంచిదన్న అభిప్రాయంలో ఉన్నారు. అందుకే ఆయన కొన్ని నియోజకవర్గాలకు ఇప్పటికీ ఇన్‌ఛార్జులను నియమించడం లేదన్న టాక్ పార్టీలో బలంగా వినిపిస్తుంది. దాదాపు నాలుగేళ్లవుతున్నా కొన్ని నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జుల నియామకాన్ని పెండింగ్ పెట్టడానికి పొత్తు ప్రధాన కారణమంటున్నారు. ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యేలకు మాత్రం టిక్కెట్ ను ఆయన ముందుగానే ఖరారు చేశారు. ంశ్రీబనీ ఖీవజీట - ఇండియా ఇంటికే వంద నియోజకవర్గాల్లో... ఖచ్చితంగా గెలిచే వంద నియోజవర్గాల్లో మాత్రం బలమైన నేతలను దింపేందుకు కసరత్తు చేస్తున్నారు. వారు ఒకసారి ఓడిపోయారా? మూడు సార్లు ఓడిపోయారా? లేక ఒకే కుటుంబంలో ఇద్దరికి సీట్లు ఇవ్వడమా? వంటి నిబంధనలను పక్కన పెట్టే అవకాశాలు కూడా లేకపోలేదు. సామాజికవర్గంతో పాటు ఆర్థికంగా బలమైన నేతలను ఎంపిక చేయాలన్నది చంద్రబాబు ఆలోచనగా ఉంది. అధికార వైసీపీని సమర్థంగా ఎదుర్కొనాలంటే సామాజికవర్గాలను కూడా సైడ్ చేయాలన్న భావనలో ఆయన ఉన్నారు. కాసులు ఎవరైతే ఎక్కువ ఖర్చు చేస్తారో వారికే టిక్కెట్ దక్కే అవకాశాలున్నాయన్నది పార్టీ ఇన్నర్ వర్గాల టాక్. 40 శాతం యువతకే టిక్కెట్లు ఇస్తానన్న ప్రకటన కూడా అందుకేనంటున్నారు.అధికార వైసీపీ అన్ని విధాలుగా బలంగా ఉంది. ఈసారి ఎలక్షనీరింగ్ కూడా ముఖ్యమే. కార్యకర్తలను ఏడాది ముందు నుంచే సమాయత్తం చేసుకోవాల్సి ఉంటుంది. పైగా ఈసారి టీడీపీ గతంలో మాదిరి ఎమ్మెల్యే అభ్యర్థులకు ఆశించిన స్థాయిలో నిధులు ఇచ్చే అవకాశం కూడా లేదంటున్నారు. ఇప్పటికే ఆర్థికంగా పార్టీ కొంత ఇబ్బంది పడుతుందన్న వార్తలు వినిపిస్తున్నాయి. పైగా ఎన్నికల సమయానికి బీజేపీతో పొత్తు లేకపోతే విరాళాలు ఇచ్చేందుకు కూడా వెనకాడే పరిస్థితి ఉంటుంది. అందుకే ముందుగానే ఆర్థికంగా బలమైన అభ్యర్థుల ఎంపిక కోసం చంద్రబాబు ఇప్పటి నుంచే కసరత్తులు చేస్తున్నట్లు తెలిసింది. ఇందుకోసం సర్వేల మీద సర్వేలు చేయిస్తూ అభ్యర్థులపై ఒక క్లారిటీకి వచ్చేస్తున్నారు. రిజర్వ్‌డ్ నియోజకవర్గాలకు మాత్రం కొంత మినహాయింపు ఇచ్చినా, మిగిలిన వాటిల్లో మాత్రం ఫైనాన్షియల్ గా ఎంత మొత్తాన్ని ఖర్చు చేస్తారో తెలుసుకున్న తర్వాతనే అభ్యర్థిని ఖరారు చేయనున్నారు. అలాగే పార్లమెంటు సభ్యుల విషయంలోనూ అదే తరహా పద్ధతిని ఈ సారి పాటిస్తారంటున్నారు. అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ, రాజ్యసభ స్థానాలను ఇస్తామని పాత నేతలకు హామీ ఇచ్చి అయినా సరే కొత్త నేతలను రంగంలోకి దించాలన్నది చంద్రబాబు ఆలోచనగా ఉంది. అక్కడ గెలిపించుకుని వస్తేనే ఎమ్మెల్సీ అయినా, రాజ్యసభ అయినా దక్కుతుందని ముందుగానే హామీ ఇచ్చే అవకాశాలున్నాయంటున్నారు. లేకుంటే మాత్రం నిర్మొహమాటంగా ఈసారి ఓల్డ్ నేతలు అనేక మంది మాత్రం టిక్కెట్ కు దూరం అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

## కన్నీళ్లు తెప్పిస్తున్న టమోటా

కర్నూలు, నవంబర్ 11, టమోటా ధర ఒక్కోసారి వినియోగదారులకు కన్నీళ్ళు తెప్పిస్తుంటుంది. నిన్న మొన్నటి వరకూ కేజీ 40-50 రూపాయలు పలికిన ధర ఇప్పుడు దిగి వచ్చింది. అయితే, రైతులకు మాత్రం నష్టాల్ని మిగులుస్తోంది. కర్నూలు జిల్లా పత్తికొండలో దారుణంగా పతనమైంది టమోటా ధర. అక్కడ కేవలం కిలో 2 రూపాయలు కూడా పలకకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. టమోటాలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు రైతులు. నిన్న మొన్నటి వరకు ఆకాశాన్ని అంటిన టమోటా ధర ఒక్కసారిగా కుప్పకూలింది. కిలో టమోటా రెండురోజుల క్రితం 5 రూపాయలకు పడిపోవడంతో రైతులు ఆందోళన చెందారు. తాజాగా కనీసం ఆ ధర కూడా లభించకపోవడంతో మార్కెట్ వరకూ తేవడానికి అయిన రవాణా ఖర్చులు కూడా రాక ఇబ్బంది పడుతున్నారు.కర్నూలు జిల్లా పత్తికొండ వ్యవసాయ మార్కెట్ లో టమోటా రేట్లు ఓ రోజు తక్కువ గాను,మరో రోజు ఎక్కువగా ఉంటుంటాయి. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొన్నటి వరకు కిలో టమోటా 100 రూపాయలు పలికిన ధర.ప్రస్తుతం మార్కెట్ లో ఓ రోజు 10 రూపాయలు,మరో రోజు 5 రూపాయలకు, తాజాగా 2 రూపాయలకు పడిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే రైతులు తమకు గిట్టుబాటు ధర కిలో టమోటా 30 రూపాయలకంటే ఎక్కువగా వుంటేనే గిట్టుబాటు అవుతుందని రైతులు చెబుతున్నారు.ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో అధిక వర్షాలు రావడంతో టమోటా పంటలు దెబ్బతినడంతో గతంలో ఎప్పుడు లేని విధంగా ఒక్కసారిగా కిలో టమోటా 60 రూపాయల వరకూ ధర పలికింది. దీంతో కిలో టమోటా కూడా కొనలేక వినియోగదారులు ఆందోళన చెందారు. ఇప్పుడు వినియోగదారులు మార్కెట్లో 20 నుంచి 25 రూపాయల వరకూ కిలో టమోటా కొనుగోలు చేస్తున్నారు. కానీ రైతులకు మాత్రం గిట్టుబాటు కావడం లేదు. మధ్యలో దళారులు లాభపడుతున్నారని రైతులు అంటున్నారు. ఓ రోజు టమోటా రేట్లు పెరగడం మరో రోజు తగ్గడం మంచిది కాదని రైతులు అంటున్నారు. వేలకు వేలు పెట్టుబడిపెట్టి వేసిన టమోటా కూలి ఖర్చులు కూడా రావడంలేదని రైతులు అంటున్నారు. ఈ పరిస్థితి రాకుండా వుండాలంటే.. పత్తికొండ ప్రాంతంలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.




# అమ్మో... ఫోన్ కాల్...



కర్నూలు, నవంబర్ 11,ఈ మధ్య తరచుగా మహిళలకు న్యూడ్ కాల్స్ చేస్తూ పలువురు అగంతకులు వేధిస్తున్నారు. ఫోన్ చేసిన సమయంలో వికృత చేష్టలు చేస్తూ.. నీచంగా ప్రవర్తిస్తున్నారు. ఇది చూసిన మహిళలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. కట్ చేస్తున్న తరచుగా ఫోన్‌లు చేస్తూ వేధిస్తున్నారు. అయితే ఈ విషయం బయట తెలిస్తే ఎక్కడ తమ పరువు పోతుందోనని భావించిన మహిళా బాధితులు తమలో తావే కుమిలిపోతున్నారు. ఇలాంటి కాల్స్ వచ్చినప్పుడు ధైర్యంగా బయటకు వచ్చి తమకు ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచిస్తున్నారు.నంద్యాల జిల్లా పాములపాడు మండల కేంద్రంలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు.. మహిళలకు న్యూడ్ కాల్స్ చేసి అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఘటనలు కలకలం రేపుతున్నాయి. కొందరు అగంతకులు ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళలను టార్గెట్ చేసి న్యూడ్ వీడియో కాల్స్ చేస్తున్నారని బాధితుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫోన్ చేసిన సమయంలో డ్యాన్సులు వేస్తూ అసభ్యకరంగా మాట్లాడుతున్నారని వాపోతున్నారు. మహిళలు భయంతో ఆ కాల్స్‌ను కట్ చేసినా మళ్లీ ఫోన్ చేసి వేధిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇటీవల కాలంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో న్యూడ్ కాల్ సంబంధిత బాధితులు వేధింపులకు పాల్పడ్డమే కాకుండా చాలా మొత్తంలో నగదును కూడా పోగొట్టుకున్న విషయం తెలిసిందే. కాల్ వ్యవహారంలో మహిళలు.. పురుషులకు వీడియో కాల్ చేసి నగ్నంగా బట్టలు విప్పి వీడియో కాల్ చేసి మాట్లాడుతూ.. ఇద్దరు మాట్లాడినటువంటి నగ్న వీడియోలను రికార్డ్ చేసి సదరు వ్యక్తికే పంపించి బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్నారు. కానీ ఇప్పుడు తీరు మార్చారు. మహిళలు కాల్స్ చేయడం కాకుండా.. పురుషులే కాల్స్ చేస్తూ.. మహిళలను ఇబ్బంది పెడుతున్నారు. న్యూడ్ కాల్స్ చేసే మహిళలు అందంగా ఉండటమే కాకుండా ఎదుటి వారు వారి మాట వినేలా చూసుకుంటున్నారు. చూపులతోనే వలలో వేస్కొని లక్షలకు లక్షల సొమ్మును దోచేసేవారు. న్యూడ్ కాల్ వ్యవహారంలో సామాన్య ప్రజల నుంచి ప్రజాప్రతినిధులు వరకు ఉన్నారు. రాత్రికి రాత్రే ఫేమస్ అయిన రాజకీయ ప్రముఖులు కూడా ఈ వ్యవహారంలో చిక్కుకొని అనేక ఆరోపణలు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే.న్యూడ్ కాల్ బారిన పడకుండా ఉండాలంటే ఫేస్ బుక్, ట్విట్టర్, వాట్సప్‌లలో తెలిసిన వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్ట్ లను మాత్రమే యాక్సెప్ట్ చేయడం, తెలిసిన వారితో మాత్రమే చాటింగ్, ఫోన్ లు చేయాలని చెబుతున్నారు. ముఖ్యంగా ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వాటిలో అందమైన ఫోటోలను రాజకీయ, సినీ ప్రముఖుల ఉన్నతమైన వ్యక్తుల ఫోటోలను తమ ప్రొఫైల్లో పెట్టుకొని పలువురిని టార్గెట్ చేసి మొదట హాయ్ తో మొదలెట్టి చివరకు డబ్బు వేస్తావా, వస్తావా అనే రేంజ్ లో తెగబడుతున్నారు.న్యూడ్ కాల్ విషయంలో మహిళలు పురుషులను టార్గెట్ గా చేసి సొమ్మును డిమాండ్ చేసేవారు. అయితే కర్నూలు జిల్లాలో మాత్రం భిన్నంగా పురుషులు మహిళలకు ఫోన్లు చేస్తున్నారు. మొదట మాట్లాడటం, హాయ్ అంటూ మెసేజ్ చేయడం, మాట మాటా కలిపి వీడియో కాల్ లో మాట్లాడుకోవడం వరకు సాగుతుంది. ఆ తర్వాత ఆ వీడియో కాల్ ని చిత్రీకరించి వారికే ఆ వీడియోను పంపించి భయభ్రాంతులకు గురి చేస్తున్నటువంటి సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో నంద్యాల జిల్లా వ్యాప్తంగా కలకల సృష్టించిందని మహిళలు ఆ చిక్కు నుంచి తమను రక్షించాలని కోరుతున్నారు.అగంతకుల ఆగడాలు రోజు రోజుకు పెరిగిపోవడంతో కొంతమంది బాధిత మహిళలు ధైర్యంతో పోలీసుల్ని ఆశ్రయించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కొంతమంది మహిళల్ని బూతులు తిట్టడంతో భయపడుతున్నారు. కొందరు పరువు పోతుందన్న భయంతో బయటకు చెప్పలేకపోతున్నారు. బాధిత మహిళలు బయటకు చెప్పుకోలేక బాధపడుతున్నారు. ఎవరైనా ఇలా ఇబ్బంది పడుతుంటే బాధితులు తమకు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచిస్తున్నారు. ఫిర్యాదు చేస్తే సైబర్ క్రైమ్ పోలీసుల సహకారంతో దర్యాప్తు చేస్తామన్నారు రాబోయే రోజుల్లో ఇలాంటి కాల్స్ రాకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. త్వరలోనే వీడియో కాల్స్ చేస్తున్న అగంతకులను పట్టుకుని కఠినంగా చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలుపుతున్నారు.

# బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం వ్యవస్థాపకుడు పండిత్ మదన్ మోహన్ మాలవ్యా




**-దేశానికి ఈయన చేసిన సేవలకు భారతరత్నతో గౌరవించిన కేంద్ర ప్రభుత్వం**

**-నేడు ఆయన వర్థంతి**

పండిత్ మదన్ మోహన్ మాలవ్యా భారతీయ విద్యావేత్త, రాజకీయవేత్త, భారతీయ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న సమరయోధుడు. ఆయనను గౌరవంగా "పండిట్ మదన్ మోహన్ మాలవీయ"గా కూడా పిలుస్తారు. "మహాత్మా"గా కూడా గౌవరింపబడ్డాడు. మాలవ్యా బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం వ్యవస్థాపకుడు. ఈయన వారణాసిలో ఈ విశ్వవిద్యాలయాన్ని 1915 లో స్థాపించాడు. ఇది ఆసియాలోనే అతిపెద్ద రెసిడెన్షియల్ విశ్వవిద్యాలయం , ప్రపంచంలోనే పెద్ద విశ్వవిద్యాలయం. ఇందులో 12,000 లకు పైగా విద్యార్థులు కళలు,విజ్ఞానశాస్త్రము, ఇంజనీరింగ్ , టెక్నాలజీ లలో విద్యనభ్యసిస్తున్నారు. మాలవ్యా ఆ విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్ గా 1919 నుండి 1938 వరకు పనిచేశారు. మాలవ్యా భారత జాతీయ కాంగ్రెస్ కు అధ్యక్షునిగా నాలుగు సార్లు (1909, 1913,1919,1932) పనిచేశారు. ఆయన 1934లో కాంగ్రెస్ ను విడిచిపెట్టారు. ఆయన హిందూ మహాసభలో ముఖ్యమైన నాయకునిగా కూడా ఉన్నారు. మాలవ్యా "భారతీయ స్కౌట్స్ , గైడ్స్"కు ఒక వ్యవస్థాపకుడు. ఆయన 1909 లో అలహాబాదు నుండి వెలువడుతున్న ఆంగ్ల పత్రిక లీడర్ పత్రికను స్థాపించారు. ఆయన 1924 నుండి 1946 వరకు హిందూస్థాన్ టైమ్స్కు చైర్మన్ గా ఉన్నారు. ఆయన సేవలు 1936 లో హిందీ ఎడిషన్ ప్రారంభానికి ఉపయోగపడ్డాయి.మాలవ్యా భారతదేశంలోని ప్రతిష్ఠాత్మక అవార్డు అయిన భారతరత్నకు డిసెంబర్ 24,2014 న ఎంపికైనారు. ఈ అవార్డును ఆయన 125 వ జన్మదినం ముందుగా పొందారు.మాలవ్య 1861, డిసెంబర్ 25న అలహాబాదులో ఒక నిష్ఠలైన హిందూ కుటుంబములో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు మూనాదేవి , బ్రిజ్ నాథ్ లు. వారి పూర్వీకులు మధ్యప్రదేశ్ లోని మాల్వా నుండి వచ్చారు. అందువలన వారు "మాలవీయ"గా పిలువబడతారు. అందువల్ల వారి యింటిపేరు "వ్యాస్"గా అయింది. మాలవ్యాలు బెనార్స్ లోని అగర్వాల్ వర్తకులకు ఇంటి పురోహితులుగా యున్నారు. ఆయన తండ్రి సంస్కృత గ్రంథములను అభ్యసించేవాడు. ఆయన శ్రీమద్భాగవతమును చెప్పి ధనం సంపాదించేవాడు. మాలవ్యా సంప్రదాయకంగా రెండు సంస్కృత పాఠశాలలో విద్యాభ్యాసం చేశాడు. ఆ తరువాత ఆయన ఆంగ్ల పాఠశాలలో తన విద్యాభ్యాసాన్ని కొనసాగించాడు. మాలవ్యా తన విద్యాభ్యాసాన్ని హరదేవా ధర్మ జ్ఞానోపదేశ పాఠశాలలో కొనసాగించాడు. అచట ఆయన ప్రాథమిక విద్యను పూర్తిచేశాడు.ఆ తరువాత ఆయన వైద వర్థిని సభ నదుపుతున్న పాఠశాలలో చేరాడు. ఆ తరువాత అలహాబాదు జిల్లా పాఠశాలలో చేరారు. అచట ఆయన "మకరంద్" అనే కలం పేరుతో కవిత్వం వ్రాయడం ప్రారంభించాడు. ఆ కవితలు వివిధ జర్నల్స్, మ్యాగజైన్లలో ప్రచురితమైనాయి. మాలవ్యా 1879 లో ముయిర్ సెంట్రల్ కాలేజీ నుండి మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. ఆ కళాశాల ప్రస్తుతం అలహాబాదు విశ్వవిద్యాలయంగా ప్రసిద్ధి చెందినది.హారిసన్ కాలేజి ప్రిన్సిపాల్ మాలవ్యాకు నెలసరి ఉపకార వేతనాన్ని అందించేవారు. మాలవ్యా కలకత్తా విశ్వవిద్యాలయం నుండి బి.ఎ.లో పట్టభద్రులైనారు. ఆయన సంస్కృతంలో ఎం.ఎ చేయాలనుకున్నప్పటికీ ఆయన కుటుంబ పరిస్థితులు సహకరించలేదు. ఆయన తండ్రి ఆయనను కూడా తన వృత్తిలోనికి సహాయకునిగా తీసుకుని వెళ్ళేవాడు. జూలై 1884 లో మదన్ మోహన్ మాలవ్యా తన ఉద్యోగ జీవితాన్ని అలహాబాదు ఉన్నత పాఠశలలో ఉపాధ్యాయునిగా చేరి ప్రారంభించారు. బ్రిటిష్ రాజ్యంలో భారత భవిష్యత్తును నిర్ధారించడానికి ఏర్పాటైన సైమన్ కమిషన్ను వ్యతిరేకించడానికి లాలా లజపతి రాయ్, జవహర్ లాల్ నెహ్రూ ఇంకా ఇతర స్వాతంత్ర్య సమరయోధులతో కలిశాడు. 1931లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మహాత్మా గాంధీతో కలిసి కాంగ్రేసు పార్టీకి ప్రాతినిధ్యం వహించాడు. 1922-23 లో హిందు మహాసభ అధ్యక్షుడుగా చేశారు"సత్యమేవ జయతే" అనే నినాదాన్ని వ్యాపింపచేసాడు. అతడు గొప్ప విద్యావేత్త, కర్మయోగి, భగవద్గీతను పాటించెను. సమకాలిక నాయకుల వలే కులమత భేదములను పోగొట్టడానికి ప్రయత్నించాడు. జీవితకాలం మొత్తం బ్రహ్మచారిగానే గడిపిన మాలవ్య 12 నవంబర్ 1946లో మరణించారు. దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న అవార్డును కేంద్ర ప్రభుత్వం మదన్ మోహన్ మాలవ్యాకు 2014లో ప్రకటించి గౌరవించింది. ఈయనతో పాటు భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు వాజ్‌పేయికి సైతం భారతరత్న ప్రకటించింది.

# కోడిగుడ్లు.... కాకి ఎత్తుకెళ్లాయి...

నెల్లూరు, నవంబర్ 11,స్కూల్ లో మధ్యాహ్న భోజనం ఎలా ఉందో పరిశీలించడానికి వెళ్లిన వైసీపీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి ఓ వింత అనుభవం ఎదురైంది. ఆయా చెప్పిన సమాధానంతో ఆయన షాక్ కు గురయ్యారు. నెల్లూరు జిల్లా కోవూరు మండలం వేగూరు పంచాయితీలో గడప గడపకూ ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రసన్న కుమార్... స్థానిక ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఎలా ఉందో పరిశీలించేందుకు వెళ్లారు. ముందుగా స్కూల్ లో ఎంత మంది పిల్లలున్నారో తెలుసుకునేందుకు ఎమ్మెల్యే అటెండెన్స్ చెక్ చేశారు. 150 మంది పిల్లలు ఉన్నారని తెలుసుకున్నారు. అయితే వంట గదిలోకి వెళ్లి చూడగా... అప్పుడే వంటమనిషి గుడ్లు ఉడకబెట్టి పక్కన పెట్టింది. అయితే అవి చాలా తక్కువ మోతాదులో ఉండటంతో ఎమ్మెల్యే ఏంటని ప్రశ్నించారు. వంటమనిషిని ప్రశ్నించగా.. ఎక్కువగా ఉన్నట్లు తెలిపింది. వంటమనిషి చెప్పే మాటలు నమ్మలేక తన అసిస్టెంట్ తో వాటిని లెక్కపెట్టమని చెప్పారు. లెక్కపెట్టి చూసేసరికి.. 115 గుడ్లు మాత్రమే ఉన్నాయి. 35గుడ్లు ఏమయ్యాయమ్మా అని ఎమ్మెల్యే ప్రసన్న కుమార్... నిలదీస్తే కాకులెత్తుకెళ్లాయంటూ కథలు చెప్పింది వంటమనిషి. దీంతో షాకైన ఎమ్మెల్యే ప్రధానోపాధ్యాయుడు, స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ ని పిలిపించి కాస్త గట్టిగానే కోటింగ్ ఇచ్చారు. మీ ఇంట్లో పిల్లలకి కూడా ఇలాగే ఫుడ్ పెడతారా అని నిలదీశారు. మరీ కాకులు ఎత్తుకెళ్లాయంటూ కాకమ్మ కథలు చెబితే నమ్మే వాడిలాగా కనపడుతున్నానా అంటూ మండిపడ్డారు. వెంటనే వంట సిబ్బందిని తొలగించాలని సూచించారు. ఇకపై ఎప్పుడూ ఇలాంటి తప్పులు చేయొద్దని గట్టిగానే హెచ్చరించారు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి.ప్రతిపక్షాలపై ఎప్పుడూ విమర్శలతో విరుచుకుపడే ఎమ్మెల్యే ప్రసన్న తనవారు అనుకుంటే చాలా జాగ్రత్తగా చూసుకుంటారని లోకల్‌గా టాక్ ఉంది. అనుచరులను ఎప్పుడూ ఆయన కుటుంబ సభ్యుల్లాగా చూసుకుంటారటని అనుచరులు చెప్పుకుంటారు. వారికి ఏ కష్టమొచ్చినా ఆదుకుంటారట. ఆ మధ్య నెల్లూరులో భారీ వర్షాలకు నష్టపోయిన కోవూరు నియోజకవర్గ ప్రజలకు కూడా ఆయన అండగా నిలిచారు. ఆయన తండ్రి నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి పేరు మీదుగా ట్రస్ట్ ఏర్పాటు చేసి ఆర్థిక సాయం కూడా చేస్తుంటారు ప్రసన్న.ఇటీవల కోవూరు నియోజకవర్గంలో ఇద్దరు వైఎస్సార్సీపీ కార్యకర్తలు మృతి చెందారు. ఆ ఇద్దరు కార్యకర్తలు ప్రసన్నకు బాగా ముఖ్యులు. వారి ఇంటికి పరామర్శకు వెళ్లిన ప్రసన్న కుమార్ రెడ్డి కంటతడి పెట్టుకున్నారు.బుచ్చిరెడ్డిపాలెంబుచ్చిరెడ్డిపాళెం మండలం దామర మడుగు గ్రామానికి చెందిన యాట అశోక్ కుటుంబాన్ని ప్రసన్న కుమార్ రెడ్డి పరామర్శించారు. ఆయన భార్యను ఓదార్చారు, పిల్లలకు తానున్నానంటూ భరోసా ఇచ్చారు. తన వంతుగా లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేశారు. నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి ట్రస్ట్ ద్వారా ఈ ఆర్థిక సాయం అందించారు ప్రసన్న. ఈ క్రమంలో వారి ఇంటికి వెళ్లి పరామర్శించిన ప్రసన్న అక్కడే కంటతడి పెడ్డారు. ఆ కుటుంబానికి తాను అండగా ఉంటానని చెప్పారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన మద్దిశెట్టి



దర్శి న్యూస్ ---ప్రకాశం జిల్లా దర్శి ఏఎంసీ మార్కెట్ యార్డ్ లో నూతనంగా 80 లక్షల వ్యయంతో నిర్మించిన వైయస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేణుగోపాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పదవి చేపట్టినప్పటి నాటి నుండి విద్య, వైద్యం, వ్యవసాయం లో పెనుమార్పులు తీసుకువచ్చి ప్రజలకు ఉపయోగపడే ఎన్నో పథకాలు తీసుకొచ్చారన్నారు. ప్రజలందరి ఆరోగ్యాన్ని కాపాడేందుకే ఈ అర్బన్ క్లినిక్ ను ఏర్పాటు చేయడం జరిగిందనీ ఆయన తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లకు దీటుగా అర్బన్ క్లినిక్ లో వైద్య సదుపాయాలు అందించాలని వైద్యులకు ఎమ్మెల్యే మద్దిశెట్టి సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి రవీంద్ర , దర్శి మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, ఏఎంసీ చైర్మన్ వై వి సుబ్బయ్య,దర్శి ఎంపీపీ, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, సాని కొమ్ము తిరుపతిరెడ్డి, వేమిరెడ్డి చెన్నారెడ్డి, సైదా, సర్పంచ్ విజయ్, కౌన్సిలర్లు వి సి రెడ్డి, మోహన్ రెడ్డి ,బాబు మాజీ ఏఎంసీ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిలక బావులు గుర్తున్నాయా?

**గత చరిత్రకు తార్కాణం ఇవి**



బద్వేలు , గిలక బావులు తెలుసా అని ఇప్పుడు ఎవరినైనా అడిగితే ఆశ్చర్యంగా చూస్తారు నేటి తరానికి అసలు ఏ మాత్రం తెలియదు అని చెప్పాలి గత చరిత్రకు తార్కారంగా నిలిచిన గిలకబావులు ఇప్పుడు భూతద్దం పెట్టి వెతికిన కనిపించవు గ్రామాల్లో అక్కడక్కడ కనిపించిన ఉపయోగంలో లేవని చెప్పాలి 5 దశాబ్దాల గతం వరకు ప్రజలు నీటి కోసం గిలక బావుల మీదే ఆధారపడి ఉండేవారు బావులకు ఉన్న గిలకలకు తాడు కట్టి వాటి ఆధారంతో నీళ్లు తోడుకునేవారు కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవని చెప్పాలి సాంకేతిక పెరగడంతో అప్పట్లో బోరింగ్ లు వచ్చాయి ఆ తరువాత కొద్ది సంవత్సరాలకే ప్రతి వీధిలో కుళాయిలు వచ్చాయి క్రమేపి ఇవి గ్రామాలకు కూడా విస్తరించాయి ఆ తర్వాత మోటర్లు రావడంతో ప్రజలు వాటికి కనెక్షన్లు పెట్టుకొని నేరుగా ఇంటి లోపలికి నీళ్లు పట్టుకుంటున్నారు అప్పట్లో గిలక బావుల ద్వారా తెచ్చుకున్న నీటిని ప్రజలు అన్ని అవసరాలకు ఉపయోగించుకునేవారు ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని చెప్పాలి మంచినీళ్లు కూడా కొనుగోలు చేయవలసిన పరిస్థితులు ప్రజలకు ఏర్పడ్డాయి గతము తలుచుకొని నిట్టూర్పు విడవడమే అప్పటి తరానిది

# స్నేహితుడే..హంతకుడు

విజయవాడ, నవంబర్ 11, నమ్మిన స్నేహితుడే హంతకుడిగా మారాడు. ఎప్పటినుంచో ఇద్దరు కలిసి మెలసి ఉండేవాళ్లు. కలిసే రౌడీయిజం చేశారు. పోలీసులు తెరిచిన రౌడీషీట్ విషయంలోనూ స్నేహ బంధాన్ని కొనసాగించారు. ఉన్నట్లుండి ఇద్దరి మధ్య వివాదం ఎలా మొదలైందో తెలీదు.. స్నేహితులుగా ఉన్న వారే శత్రువులుగా మారారు. చివరికి ఈ శత్రుత్వం హత్యకు దారితీసింది. విజయవాడ నగరంలో మూడు రోజుల క్రితం జరిగిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. విజయవాడకు చెందిన కోకూరి రమేష్‌ను అదే నగరానికి చెందిన ప్రవీణ్ హతమార్చాడు. మూడు రోజుల తర్వాత ఘటన వెలుగులోకి వచ్చింది. మృతుడు కోకూరి రమేష్ న్యూ రాజరాజేశ్వరిపేటకు చెందినవాడు కాగా.. అతడిపై భవానీపురం పోలీస్ స్టేషన్ లో రౌడిషీట్ ఉంది. అలాగే రమేష్ ను హతమార్చిన నిందితుడు ప్రవీణ్ పై కూడా రౌడీషీట్ ఉంది. వివాహేతర సంబంధమే ఇద్దరు రౌడీషీటర్ల మధ్య మనస్పర్థలకు కారణంగా పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.న్యూ రాజరాజేశ్వరిపేటకు చెందిన కోకూరి రమేష్, హెచ్‌బీ కాలనీ సమీపంలో ఉండే ప్రియదర్శిని కాలనీకి చెందిన గుంటూరు ప్రవీణ్‌పైనా రౌడీషీట్ ఉంది. ప్రవీణ్ ఆటోడ్రైవర్. రమేష్ ఏ పని ఉంటే ఆ పనికి వెళ్తుంటాడు. ఇద్దరూ కలిసి ఆయుధాలతో ఇతరులపై దాడులు చేసి, భయభ్రాంతులకు గురిచేస్తుంటారు. వారి ప్రవర్తనలో మార్పులు రాకపోవడంతో పోలీసులు రౌడీషీట్ తెరిచారు. రమేష్‌కు వివాహం జరిగినప్పటికీ భార్య దూరంగా హెచ్‌బి కాలనీలో నివాసం ఉంటోంది. అదే ప్రాంతానికి ఎదురుగా ఉండే కాలనీలో ప్రవీణ్ ఉంటున్నాడు. రమేష్, ప్రవీణ్ కలిసి ఎక్కువగా ఆటోలో భవానీపురం ప్రాంతంలోనే తిరుగుతుండేవారు. భవానీపురంలోని అవుట్ ఏజెన్సీ ప్రాంతంలో ప్రవీణ్ తాతయ్యకు ఓ ఇల్లు ఉంది. ప్రస్తుతం ఇది పాతబడిపోయి ఉంది. ఇక్కడికి రెండు రోజుల క్రితం రమేష్, ప్రవీణ్ కలిసి వెళ్లారు. గురువారం రాత్రి ఈ ఇంటి నుంచి దుర్వాసన విపరీతంగా వస్తుండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.భవానీపురం సిఐ ఉమర్ ఘటనాస్థలానికి వెళ్లి చూసేసరికి రమేష్ రక్తపు మడుగులో పడి ఉన్నాడు. పోలీసులు ఆరా తీయగా, ప్రవీణ్‌తో కలిసి రమేష్ వచ్చినట్టుగా స్థానికులు తెలిపారు. దీంతో పోలీసులు ప్రవీణ్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. స్నేహితుడు ప్రవీణే ఈ హత్య చేశాడని పోలీసులు నిర్ధారించారు. వివాహేతర సంబంధమే ఇద్దరు రౌడీషీటర్ల మధ్య మనస్పర్థలకు కారణమైందని తెలుస్తోంది. ప్రవీణ్‌కు ఇద్దరు అన్నయ్యలు ఉన్నారు. వారిలో పెద్ద అన్నయ్య లారాపై కూడా రౌడీషీట్ ఉంది. కొన్నాళ్ల క్రితం రౌడీషీటర్ల మధ్య వచ్చిన వివాదంలో అతడిని హత్య చేశారు. మరో అన్నయ్య అజయ్‌పై కూడా రౌడీషీట్ ఉన్నట్లు సమాచారం. వివాదం ఎలా మొదలైందో తెలియదు కాని.. ఈ వివాదం హత్యకు దారితీసింది.

# చైతన్య జన్మదిన సందర్భంగా వృద్ధులు కు బియ్యం, పంపిణి

దర్శి న్యూస్ ----ప్రకాశం జిల్లా దర్శి లో శ్రీ షిర్డీ సాయిబాబా వృద్ధాశ్రమం లో ప్రతి రోజు వృద్ధులు కు అన్నదానం చేస్తారు. ఈ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం పొదిలి వాస్తవ్యులు దండు వెంకట చైతన్య పుట్టినరోజు సందర్భంగా సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధుల కొరకు 25 కేజీలు బియ్యం,నిత్యవసర సరుకులు,కూరగాయలు, పండ్లు,స్వీట్లు ఆశ్రమ నిర్వాహకులు కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లోచైతన్య నాన్న కేశవ నారాయణ, అమ్మ విజయలక్ష్మి మరియు వారి ఫ్రెండ్స్ చంద్రకళ,ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు



# బాణాసంచా ప్రమాదంలో పెరుగుతున్న మృతుల

ఏలూరు, నవంబర్ 11,పశ్చిమ గోదావరి జిల్లా కడియం గ్రామంలో బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు ఘటనలో ముగ్గురు ప్రాణాలు పోయాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మరొకరు ఆసుపత్రికి తీసుకెళుతుండగా దారిలో చనిపోయాడు. 80 శాతం గాయాలపాలైన మరొకరిని ఆస్పత్రికి తరలించారు. గ్రామంలోని రాజంచెరువు సమీపంలో ఉన్నఈ కేంద్రంలో బాణసంచాను ఓ వాహనంలోకి లోడ్ చేస్తుండగా ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.ప్రమాద సమయంలో ఒక మహిళ వంట చేసుకోవడానికి ఇంటికి వెళ్లింది.. అలాగే మరొక వ్యక్తి టిఫిన్ తేవడానికి బయటకు వెళ్లడంతో ఇద్దరూ ప్రాణాపాయం నుంచి తప్పించుకోగలిగారు. అగ్ని ప్రమాదంలో చనిపోయిన ఇద్దరు వ్యక్తుల శరీర భాగాలు తునాతునకలై చెల్లాచెదురయ్యాయి.వీరి వివరాలు తెలియాల్సి ఉంది. తీవ్ర గాయాలపాలైనవారు కొత్తపల్లి గ్రామానికి చెందిన యాళ్ల ప్రసాద్, అనంతపల్లి గ్రామానికి చెందిన ఆరేపల్లి సోలోమన్ రాజులుగా గుర్తించారు. ఈ ఇద్దరినీ తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే మార్గ మధ్యంలోనే యాళ్ల ప్రసాద్ చనిపోయాడు. సోలోమన్‌రాజు పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరానికి తరలించారు.తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాల్లోని అనంతపల్లి, జగ్గన్నపేట, అల్లంపురం, కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఈ బాణసంచా తయారీ కేంద్రంలో పనిచేయడానికి వస్తుంటారు. తయారీ కేంద్ర నిర్వాహకుడు అన్నవరం ఘటన తరువాత పరారయ్యాడు.15కేజీల తయారీకి పర్మిషన్ ఉంటే?100 కేజీల బాణాసంచా తయారు చేయిస్తున్నారు అన్నవరం..అంతేకాదు ఆర్డర్లు ఎక్కువ కావడంతో కరెంట్ లేకున్నా, నిబంధనలు తుంగలోకి తొక్కి పనులు చేయిస్తున్నట్టు తెలుస్తోంది.ఈ బాణాసంచా తయారీకి పర్మిషన్ ఉన్నట్టు తెలుస్తోంది..కానీ రూల్స్ ఏ మాత్రం పాటించలేదని స్థానికులు చెబుతున్నారు. అంతేకాదు భారీగా ఆర్డర్లు రావడంతో హడావిడిగా తయారు చేస్తున్నట్టు తెలుస్తోంది. అంతేకాదు పరిమితికి మించి ఇంట్లో బాణా సంచా నిల్వ ఉంచాడు అన్నవరం..జరగకూడదని ఏమైనా జరిగితే?ఇంట్లో ఉన్న భారీ బాణాసంచా పేలితే ఏంటి పరిస్థితి అని గ్రామస్తులు వాపోతున్నారు.బాణసంచా పేలుడు ఘటనపై సీఎం జగన్‌గ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ ఘటనలో గాయపడ్డవారికి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.మరణించిన వారి కుటుంబాలకు 10లక్షల చొప్పున సహాయం అందించాలని, బాధిత కుటుంబాలకు తోడుగా నిలవాలని జగన్ ఆదేశించారు.

## 20 సంవత్సరాలుగా ఈ భవనం శిథిలం



బద్వేలు, దాదాపు 20 సంవత్సరాలుగా ఈ చిత్రంలో కనిపిస్తున్న ప్రభుత్వ భవనం శిథిలావస్థకు చేరుకుంది ఎంతో విలువైన ఈ భవనం గురించి సంబంధిత అధికారులు ఇంతవరకు పట్టించుకోకపోవడం శోచనీయం అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో ఈ భవనం రూపురేఖలే మారిపోతున్నాయి ఈ భవనం చుట్టూ ఉన్న ప్రహరీ గోడ సుగం పైగా పడిపోయింది భవనం లోపల పరిస్థితి మరింత దారుణంగా ఉంది ఒకప్పుడు సంబంధి శాఖ డి ఈ ఏఈలు సిబ్బంది కార్యాలయ పనులకు ఉపయోగించుకునేవారు పట్టణంలో మైదుకూరు రోడ్డులో 67 వ నెంబర్ జాతీయ రహదారి పక్కనే ఈ భవనం ఉంది రహదారి పక్కనే భవనం ఉండడంతో దీని విలువ ప్రస్తుతం మార్కెట్లో కోట్ల రూపాయల్లో ఉంటుంది భవనం శిథిలావస్థకు చేరుతుడంతో అప్పట్లో అధికారులు ఆర్ అండ్ బి ఆవరణంలో కొత్త భవనం నిర్మించి అక్కడికి కార్యాలయాన్ని తరలించారు అప్పటినుండి ఇప్పటివరకు పాత భవనాన్ని అధికారులు పట్టించుకోవడం మానేశారు పాత భవనాన్ని బాగు చేయకుండా ఇటు టెండర్లు పిలిచి అమ్మకానికి పెట్టకుండా అధికారులు చోద్యం చూస్తున్నారు ఇప్పుడు ఈ భవనం రుపు రేఖలే పూర్తిగా మారిపోయాయి జాతీయరహదారి పక్కనే భవనం ఉండడంతో కొందరు చీకటి పనులకు వాడుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి ఇప్పటికైనా ఈ భవనం విషయంలో సంబంధిత అధికారులు పట్టించుకోవలసి ఉంది



## రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన మోడీ గోబ్యాక్ -సీపీఐ



బేతంచెర్ల : ఆంధ్ర రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ విశాఖ పర్యటనను వ్యతిరేకిస్తూ స్థానిక బేతంచర్ల పట్టణంలో సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్ యన్న,సహాయ కార్యదర్శులు తిరుమలేష్,దస్తగిరిల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నరేంద్ర మోడీ గో బ్యాక్ అంటూ ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటులో ఆంధ్ర రాష్ట్రానికి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి,నాడు అమరావతి రాజధాని శంకుస్థాపన కార్యక్రమానికి చెంబెడు నీళ్లు, పిరికెడు మట్టి ఇచ్చి చేతులు దులుపుకొని నేడు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేస్తూ రాష్ట్రానికి ఏ మొహం పెట్టుకొని వచ్చారని దేశ ప్రధానిగా కనీసం ఒక్క ప్రభుత్వ సంస్థను కూడా స్థాపించకుండా ప్రభుత్వ రంగంలో ఉన్న సంస్థలన్నిటిని అంగట్లో సరుకు మాదిరిగా అమ్మకానికి పెడుతూ రాష్ట్రంలో పర్యటన చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనుకబడిన రాయలసీమ ఉత్తరాంధ్ర లకు ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం ను పూర్తి చేయకుండా, రైల్వే జోన్, కడప స్టీల్ ప్లాంట్, ప్రకటించిన జాతీయ విద్యా సంస్థలను పూర్తి చేయకుండా రాష్ట్రంలో ఏ మొహం పెట్టుకొని పర్యటిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ మండల నాయకులు షెక్షావలి,విజయ్, ప్రదీప్,భాస్కర్,చక్రి,కార్తీక్,శివ,రవితేజ, పవన్,ఇద్రుస్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు నందు బైరెడ్డి ఫంక్షన్ నందు హెచ్. కైరవాడి ఎంపిటిసి బంద గారి అన్న టీచర్ రహంతుల్లా గారి కుమార్తె వివాహానికి హాజరైన ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి

. ఎమ్మిగనూరు కర్నూల్ నందు నవంబర్ 11 శుక్రవారం రోజు టీచర్ రహంతుల్లా కూతురు వివాహానికి హాజరైన మన ప్రియతమ నాయకులు, నియోజకవర్గ సీనియర్ నాయకుడు "ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి" ఆయన నూతన వరుడుకి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మన్సూర్, బాస్కర్ రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ బందె నవాజ్, కాశీరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ ఆహ్మద్, సోషల్ మీడియా కన్వీనర్ మన్సూర్ బాషా, ఎంపిటిసి పులికొండ, పట్టణ 6వ వార్డు కౌన్సిలర్ శివ ప్రసాద్, మండల కన్వీనర్ దొరబాబు, అక్బర్, అనుమంతు తదితరులు పాల్గొన్నారు.



## కరుణామయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో ఘనంగా జరిగిన నేషనల్ ఎడ్యుకేషన్ డే



కరుణామయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ పూసులురు బ్రాంచ్ లో నవంబరు 11వతేదీన నేషనల్ ఎడ్యుకేషన్ డేను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ దండే దస్తగిరి ప్రిన్సిపల్ దండే వెంకట నరేష్ మాట్లాడుతూ "దేశంలో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ పుట్టిన నవంబర్ 11వతేదీని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటున్నామని, మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక మన దేశానికి మొదటి విద్యాశాఖా మంత్రిగ ఆయన విశేష సేవలందించరని, విద్య,జాతీయాభివృద్ధికి, సంస్థల బలోపేతానికి ఆయన చేసిన సేవలకు గానూ ఆయన పుట్టినరోజు సందర్భంగా స్మరించుకుంటున్నాము అని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు విద్య యెక్క గొప్పతనాన్ని తెలిపే పద్యాలు, నృత్యాలతో, స్కిట్ లతో అలరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ ఎస్సి ఎస్టీలకు . న్యాయం చేయాలి.

### చింతకుంట కురుమూర్తి.






నందికొట్కూర్. నవంబర్ 11జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు భారతదేశంలో అత్యున్నత న్యాయస్థానం అయినటువంటి సుప్రీంకోర్టు ఇచ్చిన ఈడబ్ల్యూఎస్ 10% రిజర్వేషన్ తీర్పును నిరసిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు చింతకుంట కురుమూర్తి మాట్లాడుతూ పదహైదు శాతం ఉన్నటువంటి ఓసీలకు 80 శాతం పదవులు అనుభవిస్తూ అదేవిధంగా 10 శాతం రిజర్వేషన్ కల్పించటాని ఇది ఎంతవరకు సమంజసం అని పేర్కొన్నారు భారత దేశంలో ఓసీలు 15 శాతం ఉంటే అగ్రవర్ణ పేదలు రెండు శాతం మాత్రమే ఉన్నారు వారికి 10% రిజర్వేషన్ రాజ్యాంగ విరుద్ధమని తెలియజేశారు 60 శాతం ఉన్న బీసీలకు 27% ఇవ్వడం చాలా దారుణమైన పరిస్థితి ఏర్పడిందని భారత దేశంలో కులం పేరుతో వివక్షతకు గురైన వర్గాల వారికి సమ ప్రాతినిధ్యం దక్కడం కోసమే భారత రాజ్యాంగం రిజర్వేషన్ వ్యవస్థను ఉందని రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 (4),16(4) స్పష్టంగా తెలియజేశాయి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మరొకసారి పునఃర్ పరిశీలించాలని బీసీలకు 52 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు గోకారి, సి డి ఆంజనేయులు, పగిడ్యల మండలం ప్రెసిడెంట్ బలరాముడు, విజయ్, శ్రీనివాసులు, పెద్దయ్య నాయుడు, వెంకటేశ్వర్లు, జనార్ధన్ , నారాయణ తదితరులు పాల్గొన్నారు

## 'హిట్ 2' టీజర్ పై యూట్యూబ్ వివాదం.. అడివి శేష్ క్లారిటీ..!

వర్సటైల్ యాక్టర్ అడివి శేష్ నటించిన లేటెస్ట్ మూవీ "హిట్: 2". రిలీజ్ కు రెడీ అయిన ఈ సినిమాకు సంబంధించిన ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ప్రమోషన్స్ లో భాగంగా చిత్ర యూనిట్ ఇటీవల విడుదల చేసిన టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. యూట్యూబ్ లో తక్కువ వ్యవధిలోనే



మిలియన్ల వ్యూస్ సాధించి ట్రెండింగ్ లో నిలిచింది. టీజర్ తో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి.అయితే 'హిట్: ది సెకండ్ కేస్' మేకర్స్ యూట్యూబ్ షాక్ ఇచ్చింది. వయస్సు పరిమితి విధించి సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ లో ట్రెండింగ్ జాబితా నుండి టీజర్ ను తొలగించింది. ఈ నేపథ్యంలో యూట్యూబ్ వివాదంపై తాజాగా హీరో అడివి శేష్ వివరణ ఇచ్చారు. అసలేం జరిగిందో చెబుతూ.. టీజర్ ను ఎలా యాక్సెస్ చేయాలో వివరిస్తూ ఓ వీడియోను విడుదల చేశారు. ఇలాంటివి జరుగుతాయని టీమ్ ముందే ఊహించిందని.. అంతా సవ్యంగా జరుగుతుందన్న నమ్మకం తమకుందని పేర్కొన్నాడు.'హిట్ 2' టీజర్ ను డైరెక్టర్ శైలేష్ కొలను చూపించినప్పుడే ఇలాంటి రోజు వస్తుందని అనుకున్నాను. అనుకున్నట్లుగానే వచ్చింది. యూట్యూబ్ ట్రెండింగ్ లిస్టులో నుంచి టీజర్ ను తొలగించింది. మూడు నాలుగు రోజులు ట్రెండింగ్ లో ఉన్నదాన్ని సడన్ గా తీసేసి ఏజ్ రిస్ట్రిక్ట్ చేసారు. ఇప్పుడు మీరు యూట్యూబ్ లో సైన్ ఇన్ చేసి 18 ఏళ్ళ పైబడిన వారని ప్రూవ్ చేసుకుంటే.. 'హిట్ 2' టీజర్ ని చూడొచ్చు అని అడివి శేష్ తెలిపారు.వైలెన్స్ ఉన్న కంటెంట్ కాబట్టి అలా జరిగింది. కానీ సినిమాకు ఇదే కరెక్ట్ అనే కాన్ఫిడెన్స్ ఉంది. అప్పటికీ మా ట్వీట్స్ లోనే ఇది చిన్న పిల్లలకు కాదు అని సూచన కూడా ఇచ్చాం. ప్రభాస్ గారు అన్నట్లు లైఫ్ లో ఎప్పుడూ వైలెన్స్ కాదు.. కొంచం రొమాన్స్ కూడా ఉండాలి కదా. అందుకే 'ఉరికే ఉరికే' అనే అమేజింగ్ రొమాంటిక్ సాంగ్ ని రిలీజ్ చేస్తున్నాం. సిద్ శ్రీరామ్ గోల్డెన్ వాయిస్ తో ఈ గోల్డెన్ సాంగ్ చాలా బాగుంటుంది. తప్పకుండా చుడండి అని శేష్ చెప్పుకొచ్చారు."హిట్ 2" టీజర్ యూట్యూబ్ లో దాదాపు 9 మిలియన్ల వ్యూస్ అందుకుంది. యూట్యూబ్ యాక్షన్ తీసుకునే వరకు నంబర్ 1 ట్రెండింగ్ లో ఉంది. అయితే చిత్ర బృందం యూట్యూబ్ నిర్ణయాన్ని గౌరవించి ప్రతిదీ పాజిటివ్ నోట్ లో తీసుకుంది. ఈ క్రమంలో రేపు (నవంబర్ 10) ఉదయం 11.07 గంటలకు ఎంఎం శ్రీలేఖ స్వరపరిచిన 'ఉరికే ఉరికే' వీడియో సాంగ్ ని విడుదల చేయనున్నట్లు ప్రకటించారు."ఊమె 2" చిత్రానికి శైలేష్ కొలను దర్శకత్వం వహించారు. నేచురల్ స్టార్ నాని సమర్పణలో వాల్ పోస్టర్ సినిమా బ్యానర్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో అడివి శేష్ సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటించింది. మణికందన్ సినిమాటోగ్రాఫర్ గా.. గ్యారీ బిహెచ్ ఎడిటర్ గా వర్క్ చేసారు. డిసెంబర్ 2న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది.

## 'లైగర్' ప్రభావం ఎక్కడా కనిపించడం లేదే!


ఏ హీరోకైనా ఓ భారీ డిజాస్టర్ పడిందంటే మార్కెట్ కాస్త తగ్గుతుంది. ముందు సినిమా ఫలితాన్ని బట్టి తరువాత సినిమా బిజినెస్ జరుగుతూ వుంటుంది. కొన్ని సార్లు ఎంతటి స్టార్ హీరోకైనా భారీ డిజాస్టర్ పడితే తదుపరి సినిమాని కొనడానికి బయ్యర్స్ ముందుకు రాని పరిస్థితులు టాలీవుడ్ లో చాలానే



వున్నాయి. అయితే ఓ హీరో విషయంలో మాత్రం అందుకు పూర్తి భిన్నంగా జరుగుతుండటం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. వివరాల్లోకి వెళితే.. రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటించిన తొలి పాన్ ఇండియా మూవీ 'లైగర్'.పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఈ మూవీ భారీ స్థాయిలో విడుదలై ఊహించని విధంగా డిజాస్టర్ అనిపించుకుని షాకిచ్చిన విషయం తెలిసిందే. మూడున్నరేళ్ల పాటు విజయ్ దేవరకొండ శ్రమించి భారీ ఆశలు పెట్టుకున్న ఈ మూవీ ఫస్ట్ డే ఫస్ట్ షోకే డిజాస్టర్ టాక్ ని సొంతం చేసుకుని షాక్ కు గురిచేసింది. అంతే కాకుండా మేకర్స్ కి బయ్యర్స్ కి భారీ నష్టాలని తెచ్చిపెట్టింది. ఈ విషయంలో దర్శకుడు నిర్మాత పూరి జగన్నాథ్ కు బయ్యర్స్ కి మధ్య గత కొన్ని రోజులుగా తీవ్ర వివాదం నెలకొన్న విషయం తెలిసిందే.నష్టాల రికవరీ విషయంలో బయ్యర్స్ కి దర్శకుడు పూరి జగన్నాథ్ కు మధ్య మనస్పర్థలు తలెత్తడంతో 'లైగర్' వివాదం చిలికి చిలికి పెను వివాదంగా మారి దర్శకుడు పూరి జగన్నాథ్ పోలీస్టేషన్ మెట్లు ఎక్కాల్సి వచ్చింది.టాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారిన 'లైగర్' విజయ్ దేవరకొండ కెరీర్ ని అతని తదుపరి ప్రాజెక్ట్ బిజినెస్ ని ప్రభావితం చేస్తుందని అంతా భావించారు. అయితే అది ఎక్కడా కనిపించడం లేదు. 'లైగర్' తరువాత విజయ్ దేవరకొండ దర్శకుడు శివ నిర్వాణతో కలిసి 'ఖుషీ' మూవీ చేస్తున్న విషయం తెలిసిందే.సమంత హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీని టాలీవుడ్ స్టార్ ప్రొడక్షన్ కంపనీ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. సామ్ అనారోగ్యం కారణంగా గత కొన్ని రోజులుగా ఈ మూవీ తదుపరి షెడ్యూల్ వాయిదా పడుతూ వస్తోంది. మరో ఐదు వారాలు షూటింగ్ బ్యాలెన్స్ గా వున్న ఈ మూవీపై తాజాగా ఓ ఆసక్తికరమైన వార్త చక్కర్లు కొడుతూ ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. షూటింగ్ దశలో వున్న ఈ మూవీ నాన్ థియేట్రికల్ బిజినెస్ రికార్డు స్థాయిలో జరిగినట్టుగా తెలుస్తోంది.హిందీ అనువాద హక్కులతో కలిపి నాన్ థియేట్రికల్ హక్కుల కోసం రూ. 90 కోట్లకు మించి బిజినెస్ జరిగినట్టుగా తెలుస్తోంది. సమంత విజయ్ దేవరకొండల క్రేజీ కాంబినేషన్ లో రూపొందుతున్న రొమాంటిక్ మూవీకి ఈ రేంజ్ లో నాన్ థియేట్రికల్ బిజినెస్ జరగడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. కశ్మీర్ నేపథ్యంలో సాగు రొమాంటిక్ ప్రేమకథగా ఈ మూవీని రూపొందిస్తున్నారు. 'లైగర్' ఫ్లాప్ ప్రభావం 'ఖుషీ' బిజినెస్ పై పడకపోవడంతో రౌడీ ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారట.


## కొత్త హీరోయిన్ 'కోటి'రాగాలు తీస్తుంది..!

కన్నడ పరిశ్రమ నుంచి వచ్చి మొదటి సినిమాతోనే ఆడియన్స్ నుంచి సూపర్ రెస్పాన్స్ తెచ్చుకున్న శ్రీలీల వరుస ఛాన్సులతో దూసుకెళ్తుంది. ప్రస్తుతం ఇద్దరు స్టార్స్ తో నటిస్తున్న ఈ అమ్మడు రెమ్యునరేషన్ తో కూడా షాక్ ఇస్తుందని తెలుస్తుంది. శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా వచ్చిన పెళ్లిసందడి సినిమాతో



తెలుగు తెరకు పరిచయమైంది శ్రీలీల. దర్శకేంద్రుడు రాఘవేంద్ర రావు దర్శకత్వ పర్యవేక్షణ కాబట్టి ఆమెని చాలా అందంగా చూపించారు. ఒక్క సినిమాతోనే సూపర్ పాపులర్ అయిన శ్రీలీల వరుస క్రేజీ ఛాన్సులు అందుకుంటుంది.ఇప్పటికే మాస్ మహరాజ్ రవితేజతో ధమాకా మూవీలో నటిస్తున్న శ్రీలీల రామ్ బోయపాటి శ్రీను కాంబో లో కూడా సైన్ చేసింది. పాన్ ఇండియా సినిమాగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్ లో శ్రీలీల కూడా స్పెషల్ ఎట్రాక్షన్ కానుంది. ఈ సినిమా కోసం శ్రీలీల భారీ రెమ్యునరేషన్ డిమాండ్ చేసినట్టు తెలుస్తుంది.మొదటి సినిమా పెళ్లి సందడికి కేవలం 20 లక్షలు మత్రమే తీసుకున్న శ్రీలీల రవితేజ సినిమాకు 50 లక్షల దాకా డిమాండ్ చేసిందట. లేటెస్ట్ గా రామ్ సినిమాకు 80 లక్షల నుంచి కోటి రూపాయల దాకా రెమ్యునరేషన్ డిమాండ్ చేసిందట. తన దగ్గరకు వచ్చే దర్శక నిర్మాతలకు కోటి అడిగేస్తుందట శ్రీలీల.క్రేజ్ ఉన్నప్పుడే డిమాండ్ చేయాలన్న ఫార్ములా అప్పుడే పసిగట్టేసిన శ్రీలీల రెమ్యునరేషన్ విషయంలో గట్టి పట్టే పడుతుంది. ఎలాగు రవితేజ రామ్ సినిమాలు రిలీజ్ టైం లో మరో రెడు మూడు సినిమాలు లైన్ లో ఉంటాయి. ఆ సినిమాలు హిట్ పడితే మళ్లీ రెమ్యునరేషన్ పెంచేయాలని ఫిక్స్ అయ్యింది. ప్రస్తుతం కోటి దాకా పారితోషికం అడిగేస్తుంది శ్రీలీల. హీరోయిన్స్ వెలితి ఉన్న టాలీవుడ్ లో పదుల సంఖ్యలో ఇంట్రడ్యూస్ అవుతున్నా ఒకరిద్దరు మాత్రమే క్లిక్ అవుతున్నారు.కన్నడ భామ శ్రీలీల దూకుడు చూస్తుంటే టాలీవుడ్ లో కొన్నాళ్లు తన సత్తా చాటేలా ఉంది. ధమాకా నుంచి వచ్చిన ఒక మాస్ సాంగ్ లో తన మూమెంట్స్ తో మరోసారి ఆడియన్స్ ని మెప్పించింది శ్రీలీల. మరి ఇలానే దూసుకెళ్తే మాత్రం అమ్మడికి టాప్ ప్లేస్ ఇచ్చినా ఇచ్చేస్తారు మన ప్రేక్షకులు. బ్యూటీ విత్ టాలెంట్ అన్నట్టుగా శ్రీలీల తెలుగులో ఒక రేంజ్ లో దూసుకెళ్తుంది. సో ఇలాంటి టైం లో అమ్మడు అడిగినంత రెమ్యునరేషన్ ఇవ్వడంలో కూడా తప్పేమి లేదని చెప్పొచ్చు.

## మా కల నేరవేరలేదు.. చాలా బాధగా ఉంది! కోహ్లి భావోద్వేగం



టీ20 ప్రపంచకప్-2022లో టీమిండియా కథ సెమీస్‌లో ముగిసింది. 15 ఏళ్ల నిరీక్షణకు తెరదించాలని ఆసీస్ గడ్డపై అడుగు పెట్టిన భారత జట్టు.. మరోసారి నిరాశతో ఇంటిముఖం పట్టింది.గురువారం ఇంగ్లండ్‌తో జరిగిన సెమీఫైనల్లో 10 వికెట్ల తేడాతో రోహిత్ సేన ఘోర ఓటమిని చవి చూసింది.ఈ మ్యాచ్‌లో భారత బ్యాటర్లు రాణించినప్పటికీ.. బౌలర్లు మాత్రం దారుణంగా విఫలమయ్యారు. ఇక మెగా టోర్నీ నుంచి ఇంటి దారి పట్టిన భారత జట్టుపై అభిమానులు, మాజీలు విమర్శల వర్షం కురిపిస్తున్నారు. కాగా ఈ ఓటమిపై స్పందిస్తూ భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి సోషల్ మీడియాలో భావోద్వేగ పోస్టు చేశాడు."మా కలను సాకారం చేసుకోకుండానే ఆస్ట్రేలియన్ తీరాలను వీడాల్సి వస్తోంది. ఇందుకు మేము చాలా బాధపడుతున్నాము. అయితే ఎన్నో చిరస్మరణీయ జ్ఞాపకాలను మా వెంట తీసుకువస్తున్నాం. ఇక్కడి నుంచి మరింత మెరుగవ్వాలని లక్ష్యంగా పెట్టుకుటున్నాం.మాకు మద్దుతు ఇవ్వడానికి పెద్ద సంఖ్యలో హాజరైన అభిమానులందరికీ ధన్యవాదాలు. భారత జెర్సీ ధరించి, దేశానికి వహిస్తున్నందుకు ఎల్లప్పుడూ గర్వంగా భావిస్తాను" అని విరాట్ కోహ్లి పేర్కొన్నాడు.కాగా ఈ ఏడాది ప్రపంచకప్‌లో విరాట్ కోహ్లి అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. ప్రతీ మ్యాచ్‌లోనూ జట్టు బాధ్యతను తన భుజాలపై విరాట్ వేసుకున్నాడు. ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో నాలుగు అర్ధ సెంచరీలు కోహ్లి సాధించాడు.తొలి మ్యాచ్‌లోనే పాకిస్తాన్‌పై అద్భుత ఇన్నింగ్స్‌తో భారత జట్టుకు మరుపురాని విజయాన్ని అందించాడు. అదే విధంగా ఈ టోర్నీలో టాప్ రన్ స్కోరర్‌గా కూడా విరాట్ కోహ్లి(296)నే కొనసాగుతున్నాడు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**